WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వర్తమాన వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

శనివారం 31 ఆగష్టు 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# తగ్గేదే లే

నేను మీడియానే
అంతా నా ఇష్టం
విచ్చలవిడిగా అధిక
వసూళ్లు బరాబర్
మీడియాను సైతం
తన అనుచరులతో
బెదిరింపులు
ఇది పంకేన క్వారి
నిర్వహం

## పంకెన ఇసుక రీచ్‌లో




15లో

# అధికార దుర్వినియోగం చేస్తున్న జిల్లా కలెక్టర్ కార్యాలయం సిబ్బంది

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 30(ప్రజాజ్యోతి)**

మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలో అసెంబ్లీ ఎలక్షన్ సమయంలో ఖమ్మం నుంచి బదిలీపై వచ్చినటువంటి అధికారులు,కొన్ని రోజుల వరకు బాగానే ఉన్నా,ఆ తర్వాత వారి ప్రవర్తన అసలు స్వరూపం బయటపడ సాగింది.అసెంబ్లీ ఎలక్షన్ సమయంలో ఏర్పాటు చేసినటువంటి కంట్రోల్ రూం లోని ఉద్యోగులను వేధించటం మొదలు పెట్టి,అనేక విధాలుగా మాటలతో,చేతలతో మానసికంగా వేధించటం మొదలు పెట్టాడు ఆ అధికారి.మహిళా ఉద్యోగులను కూడా కించపరుస్తూ మాట్లాడినట్లు సమాచారం. ఆ బాధలు భరించలేక కొంతమంది ఉద్యోగులు మహబూబాబాద్ జిల్లా నుండి ఇతర జిల్లాలకు బదిలీ అయినట్టు విశ్వసనీయ సమాచారం.తానే మొత్తం మహబూబాబాద్ జిల్లాను పరిపాలిస్తున్నట్లు, తానే ఒక కలెక్టర్ అని ప్రచారం చేసుకోవటం మొదలు పెట్టినట్లు సమాచారం,తను చెప్పింది చేయకపోతే అనరాని మాటలు అంటూ,కించపరుస్తూ చిన్న స్థాయి ఉద్యోగుల నుండి, జిల్లా అధికారుల వరకు, ఆ అధికారి ఇబ్బంది పెట్టకుండా ఉండని ఉద్యోగి




లేదని,తానే జిల్లా పరిపాలన చేస్తున్నట్లు,మహబూబాబాద్ జిల్లా మొత్తం తన హస్తంలో ఉన్నట్లు విర్రవీగి పోతున్నట్లు ఉద్యోగులు చర్చించుకోవడం గమనర్హం. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇంత జరుగుతున్న కలెక్టర్ చర్యలు తీసుకోవటం లేదు ఏమిటని ఉద్యోగులు చర్చించుకుంటున్నట్లు సమాచారం.

**తరువాయి భాగం వచ్చే శీర్షికలో...**

# మురుగునీటి సమస్యను పరిష్కరించాలి

తొర్రూరు, ఆగస్ట్ 30 ( ప్రజా జ్యోతి ) : తొర్రూరు మున్సిపాలిటీ పరిధి లోని అన్నారం రోడ్డు వైపు వెళ్ళే డ్రైనేజీ కాలువ సరియైన ప్లానింగ్ లేకుండా నిర్మించడం వల్ల ఆ ఏరియాలో ఉన్న గురుకుల పాఠశాల , మేన్ రోడ్డు పైన ఉన్న ఇండ్ల నుండి వచ్చిన మురుగునీరు అంతా 2వ వార్డ్ కు చెందిన నాగేశ్వర కాలనీలో చేరి పెద్ద మురుగునీటి కుంటగా ఏర్పడి మురుగునీరు నిల్వ ఉండి అక్కడి ఇండ్ల లోకి మురుగునీరు చేరి, భూమి లోకి ఇంకి,బోర్లలో నీరు కలుషితమై తీవ్ర దుర్వాసన వస్తుంది అని, నీటి కాలుష్యము వలన పలు విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని,నిన్నటి వర్షానికి మురుగునీరు అంతా రోడ్డు పైకి చేరి రాకపోకలకు ఆటంకం ఏర్పడింది అని తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు తొర్రూరు మున్సిపాలిటీ కమీషనర్ శాంతి కుమార్ కు వినతిపత్రం అందచేశారు. స్పందించిన కమీషనర్ నాగేశ్వర కాలనీ సందర్శించి మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు.అతి త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వర కాలనీ వా



సులు పల్లె కుమార్,చిట్టి అశోక్ రెడ్డి,నాగేళ్ళి భిక్షం,దోరపల్లి రాజేష్, ధర్మారపు వేణు,లునావత్ మంగిలాల్,నరేంధర్, వేణు చారి,నాగేళ్ళి వెంకటమ్మ ,గడ్డం రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిఅధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు

టేకుమట్లఆగస్టు 30 ప్రజాజ్యోతిన్యూస్ : మండలకేంద్రంలో భారతీ య జనతాపార్టీ మండలఅధ్యక్షులు దేశెట్టిగోపాల్ ఆధ్వర్యంలోపార్టీ సభ్య త్వ నమోదు కార్యక్రమంలోభాగంగా కార్యకర్తలతో సమావేశము నిర్వహించగా.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగారాష్ట్ర దళితమోర్చాకార్యవర్గ సభ్యులుమాజీ కౌన్సిలర్ బట్టురవి హాజరైనారు.వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రినరేంద్ర మోడీసంక్షేమ పథకాలనుప్రజలకు వివరిస్తూప్రజలకోసం భారతీయజనతాపార్టీ ఎప్పుడైనాకూడా ప్రజలతరఫుననిలబడే ఏకైకపార్టీ ఏదైనాఉంది అంటే అది భారతీయ జనతాపార్టీ మాత్రమేననిఅన్నారు. ప్రతిఒక్కకార్యకర్తఒక సైనికుల్లగాసభ్యత్వ నమోదుకార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.అనంతరంఅంబేద్కర్ చౌక్ దగ్గరబిజెపిరాష్ట్ర అధికారప్రతినిధిడాక్టర్ చందుపట్లకీర్తిరెడ్డి జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసిస్వీట్లుపంపిణీ చేశారు.వెలిశాల ప్రభుత్వ దవాఖాలలో రోగులకుపండ్లు పంపిణీచేసి అంకుషాపూర్, సోమనపెల్లి



గ్రామాలల్లో అంగన్వాడి చిన్నారులకుబిస్కెట్ ప్యాకెట్లుపంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోబిజెపి మండలప్రధాన కార్యదర్శిగుర్రపు నాగరాజుగౌడ్, బండారి సమ్మయ్య,మండల నాయకులుతిరుపతి, కుమార్,సిద్దు, మహేందర్,లక్ష్మయ్య, రమేష్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఎస్ ఆర్ ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి.

### అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి భరోసా.

### 12 వేల ఆర్థికసాయం అందజేత.



రాయపర్తి మండలం ఆగస్టు 30 ప్రజా జ్యోతి.:మాన వ సేవే మాధవ సేవ అన్న నానుడినే స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నారు ఎస్ .ఆర్ .ఆర్ అధినేత పరిపాటి శ్రీనివాస్ రెడ్డి. రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన మామిడాల ప్రశాంత్ హైదరాబాద్ లో కండక్టర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్దినెలలుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రికే పరిమితమైన పరిస్థితి. ఓ వైపు వైద్య ఖర్చులు.మరో వైపు కుటుంబ పోషణకు అయ్యే ఖర్చులతో ఇబ్బంది పడుతున్నాడు. సమాచారం అందిన వెంటనే బాధితుడు ప్రశాంత్ ను ఆస్పత్రిలో పరామర్శించి 12000/- వేల రూపాయలు ఆర్థికసహాయం అందించారు. డాక్టర్లతో మాట్లాడి ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి నేనున్నానంటూ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో లేతకుల మహేందర్ రెడ్డి ,రవీందర్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2 నుండి బీజేపీ సభ్యత్వ నమోదు




చిట్యాల( ప్రజా జ్యోతి ) ఆగస్టు 30,: జాతీయ పార్టీ ఆదేశా నుసారం సెప్టెం బర్ 2 నుండి బిజెపి సభ్యత్వ నమోదు కార్య క్రమం ప్రారం భమవుతుందని జయశంకర్ భూపాలపెల్లి జిల్లా అధ్యక్షుడు కన్నం యోగ దీశ్వర్ అన్నారు. శుక్రవారం మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా అధ్యక్షులు కన్నం జగదీశ్వర్ బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందరూ భాగస్వాములు అవుతూ ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి బూతు నుండి అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను భారతీయ జనతా పార్టీ గెలుపొందాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండా సురేష్ సుద్దాల వెంకన్న మండల ప్రధాన కార్యదర్శి శ్రీపెల్లి అనిల్ గజనాల రవీందర్ నల్ల శ్రీనివాస్ రెడ్డి పూర్ణ మైదం శ్రీకాంత్ ప్రభాకర్ రాజు మణికుమార్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# మహమ్మద్ సైఫు అలీ ఇంజనీరింగ్ షాపును ప్రారంభించిన ఝాన్సీ రెడ్డి.



రాయపర్తి మండలం ఆగస్టు 30 ప్రజా జ్యోతి.:స్థానిక ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారంరాయపర్తి మండల కేంద్రంలోని మహ్మద్ సైఫ్ అలీ ఇంజనీరింగ్ వెల్డింగ్ షాప్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలోతొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్ మరియు , మండల పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# గృహప్రవేశానికి హాజరైన బి.అర్.ఏస్ నాయకులు.




రాయపర్తి మండలం ఆగస్టు 30 ప్రజా జ్యోతి.:రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయ కులు గుగులోత్ భాస్కర్ కు చెందిన నూతన గృహం బొల్లికుంట గ్రామంలో నూతన గృహప్రవేశం కార్యక్రమం లో పాల్గొని శుభాకాం క్షలు తెలిపినబి.అర్.ఏస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి మాజీ రైతు బంద్ మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మం డల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, మాజీ సర్పంచ్ దీప్ల నాయ క్, మాజీ ఉప సర్పంచ్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు దేవస్థానంలో శ్రీ నందీశ్వర స్వామీ కి అభిషేకం



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగష్టు 30 (ప్రజా జ్యోతి):ప్రముఖ శైవ క్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం గ్రామం, ఐనవోలు మండలం హనుమకొండ జిల్లా నందు మొట్ట మొదటిసారిగా తేది.31.08.2024 శనివారం రోజున బహుళ త్రయోదశిని పురస్కరించుకొని శ్రీ నందీశ్వర స్వామి వారికి అభిషేకం చేయుటకు నిం యించడమైనది. ఇట్టి కార్యక్రమం చేయడం వలన గ్రహదోషాలు, సంతాన ఫ లితాలు, వివాహ దోషాలు తొలగిపోతాయని ఆయురారోగ్యాలు కలు గు నని శాస్త్రంలో చెప్పబడినది. మొట్టమొదటిసారిగా ప్రాచీనమైన కాకతీయల కాలంనాటి దేవాలయంలో నూతనంగా ప్రవేశపెట్టడం జరుగుతుంది. ప్రతినెల బహుళ త్రయోదశి రోజున ప్రదో షకా లం లో (సాయంత్రం) శ్రీ నందీశ్వర స్వామి అభిషేకం జరుపబడును. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా దేవాలయం నందు పేర్లు, గోత్రనామాలు నమోదు చేసుకోగలరని దేవాలయ కార్యని ర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు...

# ఘనంగా సాయిబాబా దేవాలయ,ఆలయ శిఖరం వార్షికోత్సవం...



ఏటూరునాగారం, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) :మండల కేంద్రంలోని,శ్రీ షిర్డీసాయి బాబా దేవాలయ,ఆలయ శిఖరం వార్షికోత్సవం, శుక్రవారం దేవాలయం అర్చకులు, ఎల్లాప్రగడ బానుప్రకాష్ శర్మ, ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ,కమిటీ ఆధ్వర్యంలో పలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు బానుప్రకాష్ శర్మ..



తొలుత, ఆలయ శిఖరం పై, పాలాభిషేకం, జలాభిషేకం నిర్వ హించి,పూల అభిషేకం, చేసి, మామిడి తోరణాలు కట్టి,...దేవాలయం యొక్క బాబా,ప్రతిమను శిఖ రం చుట్టూ, ప్రదక్షిణలు చేయించారు. అలాగే ఉదయం నుండి, ఆలయంలో షిర్డీసాయి బాబా కి,ఆలయం లోపల పలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమా లు, అర్చనలు నిర్వహిం చి,హా రతి కార్యక్రమం చేపట్టారు.ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి సతీశ్, కోశాధికారి వెంకట్రావు, సహాయ కార్యదర్శి గంజి. రమేష్, రెబ్బల లక్ష్మణ్,అటిక సతీశ్, ఆలయ పర్యవేక్షకులు యాదగిరి,ముత్తయ్య,మాధవ్ నాగేశ్వ రరావు, మహిళా భక్త మండలి భక్తులు, స్వాతి, లలిత, సుశీల,కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ధరావత్ రాజు నాయక్ ని సన్మానం చేసిన బిజెపి మండల నాయకులు



జనగామ జిల్లా ఆగస్టు 30(ప్రజా జ్యోతి ):- ఈరోజు బిజెపి మండల అధ్యక్షులు రంగు మురళి మరియు దళిత మూర్చ మండల అధ్యక్షులు బుచ్చల కొమురెల్లి ఆధ్వర్యంలో జనగామ జిల్లా కార్యదర్శిగా మరియు జనగామ అసెంబ్లీ సభ్యత్వ నమోదు కన్వీనర్ గా నియమితులైనసందర్భంగా ధరావత్ రాజు నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ...ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి బైరగుని ఆంజనేయులు మండల కార్యదర్శి మెతుకు సిద్ధులు పాతూరి నారాయణరెడ్డి శ్రీనివాస్ సుధాకర్ శివ ఎర్రబోతుల విజయకుమార్ మాచర్ల మనోహర్ వంగ సంపత్ తదితరులు పాల్గొన్నారు

# బొమ్మల గుడిలో శ్రావణమాసం ప్రత్యేక పూజలు





వరంగల్ సిటీ, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):వరంగల్ అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ లోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం (బొమ్మల గుడి) లో శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా ఆలయంలో కొలువై ఉన్న దుర్గ మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కాపర్తి శంకర శర్మ, శివ శర్మ మరియు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వోగిలిశెట్టి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకాలు, పలు రకాల పండ్లతో అమ్మవారికి అలంకరణలు చేసి విశేష పూజలు జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరిచే అమ్మవారి లలిత సహస్రనామ పారాయణం చేయించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వొగిలిశెట్టి అనిల్ కుమార్, ఎండోమెంట్ క్లర్క్ సరిత, ఆలయ సేవకులు పుప్పాల సంజీవ్, బొమ్మల స్వాతి, కల్వ సుధారాణి, కొమ్మిని రవళి, టింగిల్ కారి నాగమణి మరియు పెద్ద ఎత్తున మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం

వర్ధన్నపేట ఆగష్టు 30 (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట మండలం సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా శుక్రవారం మండల పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు రాయపురం కుమార స్వామి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా వర్ధన్నపేట సభ్యత్వ నమోదు ఇంచార్జి శ్రీరామ్ భూపాల్ మాట్లాడుతూ... సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా గ్రామాల్లో చేపట్టి ప్రతి బూత్ లో 200 మందిని సభ్యులుగా చేర్చి పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సభ్యత కార్యక్రమంలో పనిచేసే వారికి పార్టీ గుర్తింపుని ఇస్తుందని పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను ఎప్పటికీ పార్టీ కాపాడుకుంటుందని కార్యకర్తలందరూ ఐకమత్యంగా పనిచేసే ప్రపంచంలోనే పెద్ద రాజకీయ పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తల కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2028 లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఇన్ని రోజులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కష్టపడ్డ దానికి ఫలితం దక్కుతుందని కార్యకర్తలు ఉత్సాహంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్ధన్నపేట నియోజకవర్గం సభ్యత్వ నమోదు సహ ఇంచార్జ్ జడ సతీష్



జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు పంజా వెంకటేశ్వర్లు వరంగల్ జిల్లా బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజు ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఐత రవి పట్టణ ఉపాధ్యక్షులు వెలమ కంటి గిరి పట్టణ నాయకులు మైస రాము పిఎసిఎస్ డైరెక్టర్ బూడిద రమేష్ యువ మోర్చా నాయకులు కుమార్ రాజా కార్యకర్తలు పాల్గొన్నారు...

## మురుగునీటి సమస్యను పరిష్కరించాలి



తొర్రూరు,ఆగస్ట్30(ప్రజా జ్యోతి) :తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం రోడ్డు వైపు వెళ్ళే డ్రైనేజీ కాలువ సరియైన ప్లానింగ్ లేకుండా నిర్మించడం వల్ల ఆ ఏరియాలో ఉన్న గురుకుల పాఠశాల , మేన్ రోడ్డు పైన ఉన్న ఇండ్ల నుండి వచ్చిన మురుగునీరు అంతా 2వ వార్డ్ కు చెందిన నాగేశ్వర కాలనీలో చేరి పెద్ద మురుగునీటి కుంటగా ఏర్పడి మురుగునీరు నిల్వ ఉండి అక్కడి ఇండ్ల లోకి మురుగునీరు చేరి, భూమి లోకి ఇంకి,బోర్లలో నీరు కలుషితమై తీవ్ర దుర్వాసన వస్తుంది అని, నీటి కాలుష్యము వలన పలు విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని,నిన్నటి వర్షానికి మురుగునీరు అంతా రోడ్డు పైకి చేరి రాకపోకలకు ఆటంకం ఏర్పడింది అని తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు తొర్రూరు మున్సిపాలిటీ కమీషనర్ శాంతి కుమార్ కు వినతిపత్రం అందచేశారు. స్పందించిన కమీషనర్ నాగేశ్వర కాలనీ సందర్శించి మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు.అతి త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వర కాలనీ వాసులు పల్లె కుమార్,చిట్టి అశోక్ రెడ్డి,నాగేళ్ళి భిక్షం, దోరపల్లి రాజేష్,ధర్మారపు వేణు,లునావత్ మంగిలాల్,నరేంధర్, వేణు చారి,నాగేళ్ళి వెంకటమ్మ ,గడ్డం రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.


## సాయిబాబా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



ఏటూరునాగారం, ఆగస్టు 30 : (ప్రజా జ్యోతి)శరత్ మ్యాక్సీ విజన్ ,సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హన్మకొండ వారిచే శుక్రవారం, బాబా దేవాలయం వద్ద ,,ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.ప్రజలు, 105 మంది సద్వినియోగం చేసుకుని, వారి యొక్క కంటి శుక్లాలను, లోపాలను, అలాగే కంటి చూపుతో బాధపడేవారు, పరీక్షలు చేసుకున్నా రు.కొంతమంది విపరీతంగా కంటి చూపుతో , బాధపడేవారిలో.ఇందులో 10 మందికి ఆపరేషన్ నిమిత్తం పట్టణంలో గల, వారి వైద్యశాల కు పంపి ంచారు.అంతేకాకుండా మగ్గం, ఎంబ్రాయిడరీ వర్క్ నేర్చుకుంటున్న మ హిళలు కూడా పరీక్షలు చేయిం చుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో అప్త మా లిక్ డాక్టర్ లు,నవీన్ ఏటూరునాగారం ఐ గేర్ వైద్యశాల డాక్టర్ రాహు ల్,కో ఆర్డినేటర్ లు,హంషాల్, సతీశ్, ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ తో పాటు,ఉపాధ్యక్షుడు కుమార స్వామి,సహాయ కార్యదర్శి గంజి రమేష్, ప్రధాన కార్యదర్శి బచ్చు సతీష్, కోశాధికారి వెంకట్రావు, ఖాతా యా ద గిరి, జగదీష్, గండేపల్లి నర్సయ్య,. రెబ్బల లక్ష్మణ్, ఆకుల రాం నర్స య్య, ఆర్ సిటీ ఫ్యాకల్టీ బషీర్, ఆనంతుల రజిత, సృజన,తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ సవ్యసాచి - శంకరమంచి

తెలుగు సాహిత్య చరిత్రలోను, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోను పేరుగాంచిన వీరభూమి పాలకుర్తి. అది ఎంతోమంది మేధావులకు, కవులకు, కళాకారులకు కాణాచి హరిహరాద్వైతానికి ప్రతీకగా అన్నట్లు కొండపై రెండు వేరు వేరు గుహలలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనృసింహస్వాముల స్వయంభువులుగా వెలసి భక్తుల నీరాజనాలందుకుంటున్నారు. తెలుగు సాహిత్య ప్రపంచంలో సూర్యచంద్రులనదగిన పాల్కురికి సోమన, బమ్మెర పోతన ఇక్కడివారే. ఇక్కడి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని కవిగా, రచయితగా, ఉపాధ్యాయుడుగా, వక్తగా పేరొందిన శంకరమంచి శ్యాంప్రసాద్ పాలకుర్తి వాస్తవ్యుడు. పాఠశాల విద్యను పాలకుర్తిలో పూర్తిచేసుకొని, హైదరాబాదులోని ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాలలో పి.డి.సి. నుంచి ఎం.ఏ దాకా ఏడేళ్ళ పాటు చదువుకొన్నారు. ఎం.ఏ లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన ఆయన 1990లో మాసబ్ ట్యాంకులోని ప్రభుత్వ విద్యాతత్వ కళాశాల నుండి తెలుగు పండిత శిక్షణను పూర్తిచేసుకున్నారు. పగలంతా ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ సాయంత్రం పూట కళాశాల విద్యార్థిగా చదువును సాగించారు. 1991లో కేంద్ర ప్రభుత్వం పనిచేసి నిర్వహించే నవోదయ విద్యాలయంలో తెలుగు అధ్యాపకులుగా చేరి ముప్పైమూడేళ్ళపాటు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారు. శ్రీ శ్యాంప్రసాద్ ఉపాధ్యాయుడిగా తెలంగాణలోని కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలో పనిచేయడమే కాకుండా బీహారు రాష్ట్రంలోని దర్భంగా, సమస్తిపూర్ నవోదయ విద్యాలయాలోను పనిచేశారు. క్రమశిక్షణ, పరిశీలన నిరంతర అధ్యయనం. అధ్యాపనంలో విద్యార్థుల మనస్సును, అటు అధికారుల మన్ననలను పొందారు. ఒకచోట ఎంతకాలం పనిచేశామన్నది కాక ఏ విధంగా ప్రభావితం చేశామన్నది కొలబద్దగా ఆయన తన విధుల్ని నిర్వహించారు. విద్యార్థుల సామాజిక నేపథ్యం, సైకాలజీని అర్థం చేసుకొని ఆకర్షణీయంగా, ఆలోచనాత్మకంగా తన బోధనా వ్యాసంగాన్ని కొనసాగించారు. విద్యార్థులలో మాతృభాషాభిమానం కొడిగడుతున్న దశలో శ్యాంప్రసాద్ తను పనిచేసే విద్యాలయాలలో చుక్కా రామయ్య లాంటి మేధావులను, సుద్దాల అశోక్ తేజ వంటి కళాకారుల్ని రప్పించి, విద్యార్థులలో స్ఫూర్తినింపేల కృషిచేశారు. సదస్సుల నిర్వహణలో శ్యాంప్రసాద్రి అందెవేసిన చేయి.ఒకవైపు ఆదర్శ ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహిస్తూనే మరోవైపు బాధ్యత కల్గిన రచయితగా పలు రచనలు చేశాడు. వివిధ పత్రికలో విద్య సాహిత్య సంబంధమైన రచనలు చేశాడు.



స్వస్థలమైన పాలకుర్తి, బమ్మెర గ్రామాలలో సదస్సులు నిర్వహించాడు. 1994 లో తెలుగు విశ్వవిద్యాలయం పాల కు ర్తిలో సోమనాధుని అష్ట శతజయంతి ఉత్సవాలు నిర్వహించినపుడు బి. రామరాజు, తిరుమల రామచంద్ర, ముదిగొండ శివప్రసాద్ ప్రభృతుల సమక్షంలో ప్రసంగించారు. ఈ ఉత్సవాల స్ఫూర్తితో శ్యాంప్రసాద్ "సాహి తీ వైతాళీకుడు పాల్కురికి సోమనాథుడు" అనే గ్రంథాన్ని రాశారు. దేవ స్థానం వారు ఈ గ్రంథాన్ని ప్రచురించారు. విద్యార్థులలో క్రమశిక్షణ దేశ భక్తి, నైతికవిలువలు, సంస్కృతిపట్ల అవగాహనను ఆదరాన్ని పెంచడానికై 'సత్యవాణి' అనే శతకాన్ని రాశారు. మహాకవులు శ్రీమాన్ ఉత్పల సత్యానారాయణాచార్యులు డా? నండూరి రా మకృష్ణమాచార్యులు దీనికి ముందుమాట రాశారు. పాల్కురికి సోమనా థుడు బమ్మెరపోతన జీవిత సాహిత్యాలను సంక్షిప్తంగా పరిచయం చేస్తూ సోమన - పోతన అనే లఘు గ్రంథాన్ని వెలువరించారు. అలాగే పాల కుర్తి మండలంలో పుట్టి - వివిధ రం గాలలో లబ్ధ ప్రతిష్ఠులైన ప్రముఖులు చుకా రామయ్య, సి. రాఘవాచారి, అంపశయ్య నవీన్, విశ్వనాథం, పన్నాల రామయ్య ప్రభృతులను గురించి "పాలకుర్తి ప్రముఖులు" అనే గ్రంథాన్ని రాశారు. అప్పటి చెన్నూరు శాస నసభ్యులు డాఙ ఎన్. సుధాకర్ రావు గారి అధ్యక్షతన తేది : 23-6-2003న పాలకుర్తిలో జరిగిన కార్యక్రమంలో అప్పటి జిల్లా కలెక్టరు శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి గారు గ్రంథాన్ని ఆవిష్కరించారు.పాల్కురికి సోమనా థుని గురించి ఆయనపై వచ్చిన పరిశోధన గ్రంథాలను గురించి సమీ క్షిస్తూ 2007లో శ్రీ పాల్కురికి సోమన సాహితీ వైజయంతి' అనే గ్రంథా న్ని రాయగా ఓం నమః శివాయ సాహిత్య, సాంస్కృతిక పరిషత్తు వారు ప్రచురించారు.శతాధిక గ్రంథకర్త, బహుముఖ ప్రజ్ఞావైన మలయశ్రీ కవి త్వం-పరిశీలన అనే అంశంపై పరిశోధనచేసి 2006లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ డిగ్రీని అందుకోగా 2009లో అది అచ్చయింది. హైదరాబాదులో త్యాగరాయ గానసభలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాఙ సి. నారాయణరెడ్డి ఈ గ్రంథాన్ని ఆవిష్కరించారు.ప్రముఖ విద్యావేత్త చుక్కారామయ్య జీవిత విశేశాలను, విద్య, సామాజిక రంగా లకు ఆయన చేసిన సేవను వివరిస్తూ 2011లో ఉద్యమజీవి చుక్కారా మయ్య అనే గ్రంథాన్ని వెలువరించారు. రామయ్య గారి స్వగ్రామం గూ డూరులో అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ బొజ్జా ఈ గ్రంథాన్ని ఆవి ష్కరించారు. శ్రీ శ్యాంప్రసాద్ సాహిత్యరంగంలో లబ్ధ ప్రతిష్ఠులైన ప్రము ఖుల్ని పేర్కొంటూ వారి సాహిత్యాన్ని విశ్లేషిస్తూ 2015లో సాహిత్య ప్రభ'లు అనే గ్రంథాన్ని రాశారు. తేది : 20-6-2015న పాలకుర్తిలో ఆం ధ్రజ్యోతి దినపత్రిక సంపాదకులు కె. శ్రీనివాస్ గ్రంథాన్ని ఆవిష్క రిం చారు.తనను ప్రభావితం చేసిన సంఘటనలకు కొంత కల్పనను కూడా జోడించి చుట్టూ ఉన్న సమాజాన్ని వ్యక్తుల స్వభావాల్ని వివరిస్తూ 2017 లో 'స్ఫూర్తి' పేరుతో పదకొండు కథల సంపుటిని వెలువరించారు.ఆయన రాసిన పాల్కురికి ప్రభ, నవనీతం వ్యాససంపుటలు, కవితలు అముద్రితంగానే ఉన్నాయి. పాలకుర్తి సోమేశ్వరునిపై 1930 లో నవాబు పేటకు చెందిన ముదిగొండ విరూపాక్షయ్య రచించిన "సోమశేఖర శతకాన్ని" సేకరించి 2023 లో వెలుగులోకి తెచ్చారు. ఇలా ఆయన ఎన్నో రచనలు చేశాడు. సభలలో పాల్గొన్నాడు. గంభీరమైన విషయ పరిజ్ఞానంతో సభలను మెప్పించడం ఆయనకే చెల్లింది. వ్యాసమైన, ఉపన్యాసమైనా ఆయనదొక ప్రత్యేక ఒరవడి.మేడసాని మోహన్, మాడుగుల నాగఫణిశర్మ, ఐ. కిషన్ రావు, తిగుళ్ళ శ్రీహరిశర్మ, పార్వెళ్ళ గోపాలకృష్ణ మొదలైన, వారి అవధానాలలో పృచ్ఛకులుగా పాల్గొన్నారు. యు.జి.సి సెమినార్లలో మాట్లాడారు. శ్రీ శ్యాంప్రసాద్ ప్రతిభా విశేషాలను గుర్తించి రాష్ట్రంలోని పలు విద్యసంస్థలు, సాహిత్య సంస్థలు సన్మానించాయి. నాలుగు దశాబ్దాలుగా ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థలలో పనిచేసి ఇటు ఉత్తమ ఉపా ధ్యా యుడుగాను, అటు ఉత్తమ సాహిత్యవేత్తగాను రాణించి పదవీ విరమణ చేస్తున్న డా? శంకరమంచి శ్యాంప్రసాద్ గారి బోధన, రచనా స్రవంతులు నిరంతరం ఇరుదరులుగా ఒరుసుకొని సాగాలని కోరుకుందాము. జీవితంలో ఎదురైనా ఒడిదొడుకులను ఒడుపుగా ఎదుర్కొంటూ సాగిన ఆయన గమనం వర్తమాన యువతకు స్ఫూర్తినిస్తుందని ఆశిద్దాం.

---

# తెలుగు వర్శిటీకి పాల్కురికి సోమనాథుడు పేరే సముచితం

-మార్గం సాయి సందీప్ తేజ
9989877939

దాదాపు 60 సంవత్సరాల పాటు సాగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం %ూ×జజ% అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారు నిర్ణయం తీసుకోవడంతో 2014, జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి తెలుగు విశ్వవిద్యాలయానికి పేరు మార్చాలనే అభిప్రాయం మేధావులు, కవులు, కళాకారుల్లో వ్యక్తమవుతూ వస్తోంది. ఇదే విషయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా అసెంబ్లీలో ఆగస్టు 2వ తేదీన తెలుగు విశ్వ విద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి గారి పేరు పెట్టడానికి, అందరి ఆమోదంతో నిర్ణయం తీసుకుంటాం అని చెప్పడం అభినందనీయం. సీఎం గారు మాట్లాడిన నాటి నుండి ఈ పేరు మార్పు విషయమై అనేక చర్చలు జరుగుతున్నాయి.తెలుగు సాహిత్య చరిత్రలో ప్రాచీన కవి, ప్రజల భాష లో రాసిన తొలి తెలుగు విప్లవ కవి, ఆది కవి పాల్కురికి సోమనాథుడు పేరును భాషా సాహిత్యాల అధ్యయనం ప్రధాన లక్ష్యంగా ఏర్పడిన తెలుగు విశ్వ విద్యాలయానికి పెట్టడం సముచితంగా ఉంటుంది. ఇదే సంపూర్ణ న్యాయంగా వుంటుంది. అలాగని సురవరం ప్రతాపరెడ్డి గారిని, ఆయన కృషిని ఏ మాత్రం తక్కువ చేసినట్లు కాదు. సురవరం ప్రతాపరెడ్డి గారు తెలంగాణ తొలితరం మేధావి. తెలంగాణ భాషకు, ఇక్కడి సాహిత్యకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించిన మహనీయుడు. గోల్కొండ పత్రిక ద్వారా ఎందరో తెలంగాణ కవుల



ఉనికిని వారి సాహిత్యాన్ని బయటి ప్రపంచానికి తెలియజేశారు. అయితే సురవరం ప్రతాపరెడ్డి గారి పేరును వారు జన్మించిన మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పడ్డ పాలమూరు విశ్వవిద్యాలయానికి లేదా ప్రెస్ అకాడమీ కి పెట్టవచ్చు. లేదా మరో ప్రముఖ ప్రభుత్వ సంస్థలకు కూడా పరిశీలించవచ్చు.సమస్త ప్రాపంచిక, సామాజిక అంశాలను స్పృశిస్తూ, విస్తృత సాహిత్యాన్ని సృష్టించిన మొత్తం సామాజిక, సాహిత్య



సంస్కరణలకు మార్గం వేసిన పాల్కురికి సోమనాథుడి పేరే సరిగ్గా సరిపోతుంది. తెలంగాణ సాహిత్యానికి ఆది కవి లేడంటూ, మన ప్రాచీన సాహిత్య వైభవాన్ని చులకన చేసి ప్రశ్నించే వాళ్లకు గట్టి బుద్ధి చెప్పినట్లు అవుతుంది. మన ప్రాచీన కవులను మనం గుర్తించినట్లు, ప్రపంచానికి చాటి నట్లు అవుతుంది. ప్రజా యుద్ధ నౌక గద్దర్ ను గుర్తించి అవార్డులను ఇవ్వాలని నిర్ణయించి, ప్రజపాలనకు బాటలు వేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాచీన కాలం నుండి అవమానాలు ఎదుర్కొంటున్న ప్రజా కవులకు కూడా గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం వుంది. అదే కోవలో తెలుగు యూనివర్సిటీకి తొలి తెలుగు ఆది కవి పాల్కురికి సోమనాథుడు పేరు పెడుతారని నమ్మకం వుంది.విస్తృత ప్రజాభిప్రాయం, సాహిత్యలోక మనోభిప్రాయం ప్రకారం కూడా తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు సముచితం, ఆమోదయోగ్యం. ఇదే మన వైతాళికులకు మనం ఇచ్చే గౌరవం. దీనిపై ప్రభుత్వం మరోసారి పునరాలోచించి నిర్ణయం తీసుకోవలసినదిగా సోమనాథుడు జన్మించిన ప్రాంతంలో పుట్టిన బిడ్డగా రాష్ట్ర ప్రభుత్వానికి మా విజ్ఞప్తి.-మార్గం సాయి సందీప్ తేజ

9989877939

## చివరి శ్రావణ శుక్రవారం అమ్మవారికి ఘనంగా పూజలు.



జనగామ జిల్లా ఆగస్టు 30(ప్రజాజ్యోతి ):-. జనగామ జిల్లా కేంద్రం లోని గుండ్లగడ్డ ప్రాంతం లోని చుంచు రేణుక దేవి నివాసంలో మహిళలచే శ్రావణమాసం సందర్భంగా శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమంలో ముత్తయిదువులను పిలిచి వాయనం, తాంబూలం ఇచ్చి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. పూజా కార్యక్రమం అనంతరం లలితా సహస్ర పారాయణం, విష్ణు సహస్ర పారాయణం పట్టించి పూజకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో హైమ,జ్యోతి స్వాతి రెడ్డి, రజిత, సిరి, సౌమ్య, రాణి పాల్గొన్నారు.

## జనగామ లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు



జనగామ జిల్లా ఆగస్టు 30(ప్రజా జ్యోతి):- శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి - హిందూ జ్ఞాన వేదిక - త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు పోలోజు నర్సింహా చారీ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా శుక్రవారం రోజు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి నుండి నేటి వరకు పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానులవారు ఈరోజు పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్యల ,సన్నాయిల తో , భగవద్గీత శ్లోకాలతో, జయ ద్వానాల మధ్యల జనగామ వివర్స్ కాలనీ పురవీధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జనగామ వివర్స్ కాలనీ నుండి గ్రీన్ మార్కెట్ వరకు ఈ కార్యక్రమం జరిగింది హిందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో తెలిపిన రహస్యమైన విలువైన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని బుద్ధికి జ్ఞాన తేజస్సు కలిగించుకొని ఆ కృష్ణ పరమాత్మ లోనికి ఐక్యం కావాలని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమం జనగామ, భువనగిరి, చేర్యాల కమిటీ సభ్యులు మరియు వివర్స్ కాలనీ భక్తులు, చిలుమోజు సోమయ్య, ఎనగందుల వెంకటేష్, రవీందర్, చంద్రశేఖర్, లష్మినారాయణ ఏస్ఐ , సంతోష్, మల్లేష్, పోలోజు ఉప్పయ్య, కానుకయ్య, శ్రీనివాస్, రాజు, మురళి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు

# మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





భూపాలపల్లి బ్యూరో ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం రోజు న విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలల సముదాయాన్ని పరిశీలించారు. తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించి అటవీ, రెవెన్యూ, భూముల వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. పెండింగ్ ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పూర్తి చేయాలని, పూర్తి అయిన పనులకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, తక్షణమే కాంట్రాక్టర్ ను తొలగించి మరొక కాంట్రాక్టర్ కు నిర్మాణ భాధ్యతలు అప్పగించి త్వరగా అందుబాటులోకి తేవాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న మాడా భవన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలని సూచించారు.అనంతరంప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సేవల గురించి ప్రజాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విషజ్వరాల బారిన పడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల నివేదికను కలెక్టర్ కు అందజేయాలని వైద్యులను ఆదేశించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సముదాయాన్ని పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలలో బాలురు, బాలికల కోసం నూతన మరుగుదొడ్ల నిర్మించాలని ఆదేశిం చారు. నిరుపయోగంగా ఉన్న గదులకు తలుపులు, కిటికీలు, మరమ్మ తులు చేయడానికి వెంటనే నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతి రాజ్ ఈ ఈ దిలీప్, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడప ముందుకు పోస్ట్ ఆఫీస్ సేవలు!

మారపెల్లి క్రాంతి కుమార్

బిజినెస్ కరస్పాండెంట్,



శాయంపేట ఆగస్టు 30 ప్రజా జ్యోతి : పిల్లల భవిష్యత్ అవసరాల కోసం అద్భుత అవకాశం పోస్ట్ పేమెంట్ బ్యాంకు సేవలు ప్రతి గడప ముందుకు తీసుకొస్తున్నారని బిజినెస్ కరస్పాండెంట్ మారపల్లి క్రాంతి కుమార్ మరియు రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్ సముద్రాల లింగమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభ నిర్వహించగా ఈ కార్యక్రమంలో వారు హాజరై మాట్లాడుతూ ఈ బ్యాంకు లోని సేవలు సామాన్య ప్రజలకు ప్రతి అవసరాన్ని, మరియు వారి భవిష్యత్తు ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా ప్రతి గడపగడపకు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా సేవలందించడం జరుగుతుందని తెలియజేశారు.అదేవిధంగా ప్రస్తుత సమాజంలో పిల్లల భవిష్యత్, ఉపయోగాలకు, పిల్లల చదువులకు, వివాహాలకు, మరియు హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్ లాంటి అనేక సౌకర్యాలను ఈ బ్యాంక్ అందిస్తుంది అన్నారు.ముఖ్యంగా ఈ బ్యాంకులో గోల్ సురక్ష పథకం, అస్యూర్డ్ ఇన్కమ్ గ్యారంటీ ప్లాన్, మరియు ప్రమాద బీమా లాంటి పాలసీలు ప్రతి వ్యక్తికి అందుబాటులో ఉండే విధంగా ఉండడం జరిగింది. ఇందులో కేవలం 555 రూపాయలతో పాలసీ తీసుకున్నట్లయితే 10 లక్షల రూపాయలు, మరియు 755 రూపాయలతో పాలసీ తీసుకున్నట్లయితే 15 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఉంది అని తెలియజేశారు. ఈ బ్యాంకులో అన్ని బ్యాంకుల కంటే చాలా తక్కువ ధరలలో ప్రమాద బీమా పాలసీలు ఉన్నాయి, పాలసీ తక్కువ ప్రయోజనం ఎక్కువ, కాబట్టి తక్షణమే పోస్ట్ ఆఫీస్ ఖాతాలను తీసుకొని ఈ బ్యాంకు యొక్క సేవలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు, దీనికి సంబంధించిన పూర్తి వివరాల కోసం బిజినెస్ కంస్పాండెంట్ యొక్క నెంబర్ 72880 37313 నెంబర్ కి ఫోన్ ద్వారా సమాచారాన్ని తెలుసుకోవచ్చని తెలియజేశారు.

# బీఎస్పీ నాయకుని పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలి.బీఎస్పీ ఆధ్వర్యంలో ఎస్పీ కి వినతి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్30(ప్రజాజ్యోతి) :బీఎస్పీ నాయకుని పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలనీ బీఎస్పీ జిల్లా యూనిట్ ఆధ్వర్యం లో మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్ నాధ్ కేకన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ రెండవ సారి ప్రభుత్వంలో డోర్నకల్ మండలము, చిలుకోడు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, విద్యావంతుడు,బీఎస్పీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు గ్రామ పంచాయితీ లో జరిగిన అవినీతి గురించి బీఎస్పీ పార్టీ నాయకునిగా పదే పదే ప్రశ్నించడం తో ఎక్కడ తన అక్రమాలు, అవినీతి ప్రజల ముందు బయట పడి దోషి అవుతాననేమోనని నాటి అధికార పార్టీ పెద్ద ల సహకారం తో ప్రజా సమస్య ల కోసం కొట్లాడిన చిన్న కేసులను దృష్టి లో పెట్టుకుని మాజీ సర్పంచ్ అయిన రాయల వేంకటేశ్వర రావు ప్రోద్బలం తో రౌడీ షీట్ ఓపెన్ చేయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటు, ప్రజా ఉద్యమాలు చేస్తున్న ఉన్నత విద్యావంతునికి ఇచ్చే బహుమానం ఇదేనా అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాస్తవాలని పరిశీలించి జెన్యూన్ వుంటే



రౌడీ షీట్ తీసేస్తం అని అన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఎల్ విజయ్ కాంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఐతాం ఉపేందర్, జి శ్రీను తదతరులు పాల్గొన్నారు

# బిజెపి ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పనిచేస్తుంది,



## చందుపట్ల కీర్తి రెడ్డి,

శాయంపేట ఆగస్టు 30 ప్రజా జ్యోతి : ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం బిజెపి పార్టీ పనిచేస్తుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సూచనల మేరకు మండలంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు గద్దం రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాల-2024 సభ్యత్వ నమోదు ప్రముఖ్ కార్యక్రమం నిర్వహించగాఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కీర్తి రెడ్డి పాల్గొని మాట్లాడారు. విశ్వగురువుగా భారత్ గా మారాలన్నా, వికసిత్ భారత్ సాకారం కావాలన్నా భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని అన్నారు.అవినీతికి ఆస్కారం లేని పాలన, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇచ్చే బిజెపికి మరింత బలాన్ని ఇచ్చేందుకు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు-2024 కార్యక్రమంని ప్రారంభించడం జరిగిందన్నారు. సభ్యత్వం నమోదు కోసం 8800002024 ఈ నంబర్ కి డయల్ చేస్తే వచ్చే లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు తెలియజేశారు. బిజెపికి అండగా ఉండేందుకు సభ్యత్వాన్ని స్వీకరించి, పార్టీకి మద్దతుగా నిలవాలని ప్రజలను కోరడం ప్రతి బీజేపీ నాయకుల, కార్యకర్తల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సభ్యత్వ నమోదు ప్రక్రియ విధానాన్ని తెలుసుకొని, ప్రతి బూత్ స్థాయి కార్యకర్తకు ఈ నమోదు ప్రక్రియను తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని అన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే నినాదంతో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెడుతున్న ప్రధాని మోదీ వికసిత భారత్ లో భాగం అయ్యేందుకు ఇది చక్కటి అవకాశం అని గుర్తుంచు కోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి మండల ప్రధాన కార్యదర్శులు నరహర శెట్టి రామకృష్ణ మామిడి విజయ్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఉప్పు రాజు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ శివ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల నాగరాజు మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ దళిత మోర్చా మండల అధ్యక్షులు సురేష్ సీనియర్ నాయకులు రమణారెడ్డి దేవరాజు విద్యాసాగర్ సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి బూత్ అధ్యక్షులు సుమన్ రాజశేఖర్ నవీన్ సీతారాం రెడ్డి భాస్కర్ రెడ్డి తిరుపతి రెడ్డి రమేష్ శీను తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు చింపడం సిగ్గు చేటు.

## ప్రజలలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఇలా ఫ్లెక్సీలు చింపడం సిగ్గు చేటు.

జనగామ జిల్లా ఆగస్టు30(ప్రజా జ్యోతి):-జనగామలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఎన్ఎస్ యుఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ మరియు బి.సి సెల్ జనగామ జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్ మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థ అంటే పది మందికి సహాయ పడేలా ఉండాలి కానీ ఇతరులని నాశనం చేసేలా కాదన్నారు. మీకు చాతనైతే ప్రజల ప్రేమ, ఆదరాభిమానాలు పొందేలా పని చేసి పార్టీ ప్రతిష్టని పెంచాలి కానీ ఇలా పార్టీ ని నాశనం చేసేలా ఉండకూడదని కోరుతున్నాం అన్నారు. ఇలా చేయడం పార్టీ విధి విధానాలు కాదని తెలుపు తున్నాం అన్నారు. ఇంకొకసారి మళ్ళీ ఇదే విధంగా ఎంపీ ఫ్లెక్స్ లని చింపే ప్రయత్నం చేస్తే ఉరుకోబమని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఇలా దొంగ తనంగా రాత్రి పూట ఫ్లెక్స్ లు చింపడం మీ నాయకుడు మీకు నేర్పిన పద్ధతి అయితే అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం అన్నారు.కొన్ని రోజుల క్రితం హనుమండ్ల ఝాన్సీ రెడ్డి పుట్టిన రోజు వేడుకలకు కూడా ఏర్పాటు చేసిన ఫ్లెక్స్ లని కూడా ఇదే విధంగా చింపి మీ నీచ బుద్ధిని చూపించుకున్నారు.



కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలని, విధి విధానాలని కాపాడడం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాధ్యత అన్నారు, మేము కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మా బాధ్యత కూడా అని తెలుపుతున్నాం అన్నారు. ఇంతటి నీచ స్థాయికి దిగజారిన మీకు తగిన శాస్తి జరుగుతుందని తెలుపుతున్నాం అన్నారు.

# కొడవటూరులో కాళ భైవరస్వామి విగ్రహ ప్రతిష్ట

బచ్చన్నపేట, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) : మండలంలోని కొడవటూరు శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థాన ఆలయ పరిధిలో శుక్రవారం శ్రీ కాళభైరవస్వామి విగ్రహన్ని దాతల సహకారంతో నెలకొల్పారు. దాతలు కవిత మల్లారెడ్డి దంపతులు, ఆయన భావ సంజీవరెడ్డిలు, మరియు కుటుంబ సభ్యులు పాల్గొనగా పూజారులు మంత్రాలతో విగ్రహన్ని ప్రతిష్టింప చేశారు. ఆలయ పరిధిలోని వంటశాల సమీపంలో విగ్రహన్ని నెలకొల్పారు. స్వయంభూ సిద్దేశ్వరుడి కొలువుదీరే సిద్దేశ్వరాలయంలో భక్తులు పూజలు చేసిన అనంతరం గుట్ట కింద ఉన్న భైరవస్వామి ఆలయం వద్దకు వచ్చి మొక్కులు చెల్లించుకునేలా సకల ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో వంశీ తెలిపారు. ఇందుకు మల్లారెడ్డి సహకారం ఎంతో ఉందన్నారు. అర్చకులు సాంప్రదాయ బద్దంగా విగ్రహ ప్రతిష్టను కన్నుల పండువగా, అత్యంత భక్తి శ్రద్దలతో జరిపించారు. ఈ సందర్భంగా కవితమల్లారెడ్డిలు మాట్లాడుతూ



గత ఇరవై ఏండ్లుగా సిద్దేశ్వరస్వామి సన్నిదిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయన అనుగ్రహంతో అంతా మంచే జరుగుతందని అన్నారు అందుకే తాను కాళభైవరస్వామి విగ్రహన్ని ప్రతిష్టించినట్లు వెల్లడించారు. తను జీవితకాలం స్వామి వారి సేవలో ఉంటానని అన్నారు. అంతే కాకుండా తన భావ సంజీవరెడ్డి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. కార్యక్రమంలో ఈవో వంశీ, సిబ్బంది శ్రీనివాస్, చల్లా రాజేందర్రెడ్డి, భానుప్రకాశ్ రెడ్డి, లక్ష్మీకాంత్రెడ్డి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలకు ప్రింటర్ బహుకరణ



బచ్చన్నపేట,ఆగస్టు30(ప్రజాజ్యోతి):మండలంలోని కట్కూర్ ప్రాథమిక పాఠశాలకు రిటైర్డ్ప్రధానోపాధ్యాయులు, బదిలీపై వెల్లిన ఉపాధ్యాయులు కలిసి ప్రింటర్ బహుకరించారు. పదవీ విరమణ పొందిన హెచ్ఎం ప్రభాకర్, బదిలీపై వెల్లిన యాదగిరి, రాంరెడ్డి, పరుశరాం, విజయలక్ష్మిలు కలిసి రూ.10 వేల విలువ కలిగిన ప్రింటర్ను పాఠశాలకుఅందించారు.కార్యక్రమంలోప్రభాకర్,రవీందర్రెడ్డి,శ్రీనాథ్, 2అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దీపారాణి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న వడ్డేపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు....



– మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ, ఆగస్ట్30(ప్రజా జ్యోతి):సెప్టెంబర్ 1న హనుమకొండ వడ్డేపల్లిలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించనున్నామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. శుక్రవారం వడ్డేపల్లి గ్రామ పెద్దలు, కుల సంఘాల ప్రతినిధులతో వడ్డేపల్లి పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా వడ్డేపల్లిలో పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా ఆదివారం రోజున నిర్వహించనున్నట్లు తెలిపారు.గ్రామ దేవతల చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆనవాయితీగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని అన్నారు.బోనాల పండుగ సందర్భంగా పలారాల బండి ఊరేగింపు సైతం ఉంటుందని తెలిపారు.పోతురాజుల విన్యాసాలు డప్పు చప్పుల మధ్య పోచమ్మ వారికి బోనాలను సమర్పిస్తామని అన్నారు.కులాలకతీతంగా మతాలకతీతంగా పార్టీలకతీతంగా బోనాల పండుగలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బోనాల పండుగ నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరుణ శ్రవణ్ కుమార్, రాజన్న, రాంబాబు, సమ్మయ్య, నవీన్, సతీష్, కుదీమారస్వామి, భిక్షపతి, వెంకన్న, కోటి, రమేష్, సంపత్ రెడ్డి , రవీందర్, రామ్ చందర్, గణేష్, సురేష్, రవి, నాగరాజు, సంతోష్, సంజీత్, ఐలయ్య, మహేందర్, శ్రీను, మల్లన్న, రాము, కుమారస్వామి, అనిల్, విపుల్, శ్రీధర్, వేణు, కిషోర్, అశోక్, క్రాంతి, రాకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి, 2025 నాటికి పూర్తి స్థాయిలో దేవాదుల ప్రాజెక్ట్





### రాష్ట్ర ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత క్రమంలో దేవాదుల ప్రాజెక్ట్.

### అదనంగా సేద్యంలోకి రానున్న 89 వేల 312 ఎకరాల కొత్త ఆయకట్టు...

ఏటూరునాగారం, ఆగస్టు 30(ప్రజా జ్యోతి) :సస్యశ్యామలం కానున్న 7 జిల్లాలు (వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి)తక్కువ ఖర్చు తో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించేందుకు ప్రణాళికలు.....తుది దశకు చేరుకున్న ఫేస్-3 పనులు2 వేల 947 ఎకరాల భూసేకరణకు గ్రీన్ సిగ్నల్..... 20 పంప్ హౌజ్ లు పూర్తి...... 5 కొత్త చెరువుల నిర్మాణం తో సహా 9 చెరువుల్లో పునరుద్ధరణ.....ముగింపు దశకు చేరుకున్న మరో 3 కొత్త చెరువుల నిర్మాణాలుదేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ దగ్గరే ప్రాజెక్టు పై పూర్తి స్థాయిలో సమీక్ష మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సమీక్ష సమావేశం నిర్వహించారు.హాజరు కానున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రులు కొండా సురేఖ మరియు సీతక్కలు పాల్గొననున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎం.ఎల్.ఏ.లు, ఎం.ఎల్.సి. మరియు లోక్ సభ మరియు రాజ్యసభ సభ్యులు.దేవాదుల ఎత్తిపోతల పథకం పూర్తిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతలో పెట్టింది, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు నీటి పారుదల శాఖ పనులను వేగవంతం చేసింది.మొత్తం మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేయాలన్న ప్రణాళికతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు ఇప్పటికే భూ సేకరణతో సహా 91% పనులు పూర్తి అయినాయి. మిగిలిన పనులు పూర్తి చేసి 2025 మార్చి నాటికి 89 వేల 312 ఎకారాల కొత్త ఆయాకట్టుకు నీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఈ నెల 30 న రాష్ట్ర నీటి పారుదల మరియు పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాజెక్టు పురోగతి పై దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్ద నీటి పారుదల శాఖాధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించ నున్నారూ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో సహా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు కొండ సురేఖ, సీతక్క (అనసూయ) లతో పాటు రాజ్యసభ, లోక్ సభ, శాసన మండలి, శాసన సభ్యులు పాల్గొననున్నారు. 2004 - 2005 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 6016 కోట్ల అంచనా వ్యయంతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టును కాలక్రమంలో ఫేజ్-2, ఫేజ్-3 లుగా విస్తరించడంతో 17 వేల 500 కోట్లకు పెరిగింది. ఇప్పటి వరకు 14 వేల 188 కోట్ల ఖర్చు తో ప్రాజెక్టు నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయి.మొత్తం భూసేకరణ 33 వేల 224 ఎకరాలుగా నిర్ణయించగా ఇప్పటివరకు 30 వేల 268 ఎకరాలను సేకరించినారు. మరో 2 వేల 957 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొదటి దశలో 3 రిజర్వాయర్ లు, 4 పంప్ హౌజ్ ల ద్వారా 1 లక్షా 24 వేల ఎకరాల ఆయకట్టుకు 350 క్యూసెక్కుల నీరు అందించినారు. అదేవిధంగా రెండో దశలో 9 రిజర్వాయర్లు, 7 పంప్ హౌజ్ ల ద్వారా లక్షా 93 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించినారు.తుది దశకు చేరుకున్న మూడో దశ పూర్తి అయిన పక్షంలో 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టుకు 10 పంప్ హౌజ్ ల ద్వారా 1750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మల్టీ స్టోరేజి ఎత్తిపోతల పథకంగా పేరొందిన ఈ ప్రాజెక్టులో గోదావరి నీటి మట్టం నుండి 469 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తి పోయనున్నారు. మొత్తం 39.16 TMC ల నీటిని ప్రతి సంవత్సరం 170 రోజులు నీటిని ఎత్తిపోయనున్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి.




మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై మురళీధర్ రాజ్

కేసముద్రం, ఆగష్టు 30(ప్రజాజ్యోతి):గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై మురళీధర్ రాజ్ అన్నారు. పలు మత పెద్దలతో అలాగే పలు రాజకీయ నాయకులతో శుక్రవారం మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిఐ సర్వయ్య మాట్లాడుతూ మండలంలోని గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా గణపతి ఉత్సవ కమిటీ నిర్వహకులుతీసుకోవలిసిన జాగ్రత్తల గురించి వివరించారు. గణపతి మండపాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి పొందాలని,రెండు బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని. రాత్రి 10 గం నుంచి ఉదయం 6 గంటల వరకు స్పీకర్లు విని యోగించరాదని, విద్యుత్ కనెక్షన్ కోసం డీడీ తప్పనిసరిగా తీసుకోవాలని.అనుమతి లేకుండా విద్యుత్ తీసుకుని ప్రమాదాలకు దారి తీయకుండా నాణ్యత గల కరెంటు వైర్లు వినియోగించుకోవాలని మండపాలతో రోడ్డును మూసివేయరాదని. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని డీజేలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు లేవని. రాత్రి 10 గంటలు దాటిన తర్వాత మైకేలు లౌడ్ స్పీకర్లు ఆఫ్ చేయాలని. సీసీ కెమెరాలుఏర్పాటుచేసుకోవాలని. అగ్నిప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని మండపాల దగ్గర మద్యం సేవించరాదని ఎవరైనా మండపాల నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డి, దస్రు నాయక్, ఓలం శ్రీను, పొదిళ్ల నరసింహారెడ్డి, గాంధీ వెంకట్ రెడ్డి, తరాల వీరేష్ యాదవ్, షేక్ మొహమ్మద్ అలీ, పిల్లి కుమారస్వామి, దాసరి అశోక్, రషీద్ ఖాన్, రఫీ ఖాన్, నవాబ్, జల్లే యాకంబరం, తదితరులు పాల్గొన్నారు.



# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**75 లక్షలతో సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం**

**30 లక్షలతో అదనపు తరగతి గదులు.**

**మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క**





ఏటూరు నాగారం, ఆగస్టు 30,(ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు రాజు ను చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దనసరి అనసూయ డాక్టర్ సీతక్క అన్నారు.మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం సమావేశం హాల్లో శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్ర అధ్యక్షతన అగ్రికల్చర్ అధికారులు. బ్యాంకర్లు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా సీతక్క మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా. రైతులను అన్ని విధాల ఆదుకోవడం కోసం. సహాయం చేస్తూ. రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఎవరు కూడా బ్యాంకర్లు రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు పెట్టవద్దన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో విష జ్వరాలు విజృం భి స్తుండడంతో. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని. ప్రజలు ఎవరు కూడా జ్వరాల బారిన పడి మృతి చెందవద్దన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందుగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 30 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన అదనపు గదులను శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం వై జంక్షన్ నుండి ఏటూర్ నాగారం చాపల మార్కెట్ వరకు 75 లక్షల నిధులతో సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులు ప్రారంభించారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర్. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా. తదితరులు పాల్గొన్నారు.

# ఏసిఎంఒ వీరులాల్ నాయక్ పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు.....





**తాను తప్పు చేయకుంటే వివిధ ఉపాధ్యాయులతో, సంఘాలతో ఫోన్ చేపించి ప్రలోభాలకు లోంగాలని ఎందుకు బెదిరించాడు సమాధానం చెప్పాలి......**

**లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్.....**

**ఏసిఎంఒ వీరులాల్ నాయక్ పై పోలీస్ స్టేషన్లో మహిళా ఉద్యోగి భర్త తో పాటు ఫిర్యాదు చేసిన లంబాడి హక్కుల పోరాట సంఘం మహబూబాబాద్ జిల్లా బాధ్యులు......**

**ఆదివాసి బిడ్డకు అండగా నేను నిలబడినందుకు - చిచ్చులు పెడుతున్నారని ఆరోపణ చేయడం కరెక్ట్ కాదు......**

**వివాదాలకు తెరలేపుతున్న వీరులాల్ నాయక్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.....**

**ఎల్హెచ్పిఎస్ - ఎమ్మార్పీఎస్ - మాల మహానాడు - కార్మిక సంఘాలు డిమాండ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 30(ప్రజాజ్యోతి): గిరిజన సంక్షేమ శాఖ ఏసిఎంఒ వీరులాల్ నాయక్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎన్హెచ్పిఎస్-ఎమ్మార్పీఎస్ మాల మహానాడు,మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో టౌన్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు....... ఫిర్యాదు చేసిన అనంతరం అంబేద్కర్ సెంటర్లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ... ఈ సందర్భంగా ఎల్హెపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ మాట్లాడుతూ...గతంలో సైతం ఉద్యోగ డిప్యూటేషన్ డబ్బుల విషయంలో అనేక ఆరోపణలు ఎదుర్కొన్న వీరులాల్ నాయక్ విషయం అందరికి తెలిసిందే, అయిన కూడా తన పద్ధతులు మార్చుకోకుండా మొన్న జరిగిన ఉద్యోగ ప్రమోషన్ లో సైతం ఎలాంటి టెట్,సీనియారిటీ అర్హతలు లేని టీచర్లకు అక్రమ ప్రమోషన్ ఇవ్వడం జరిగింది....కానీ ఒక ఆదివాసీ కోయ బిడ్డ టెట్ మరియు సీనియారిటీ తో పాటు అన్ని అర్హతలు ఉన్నా సైతం ఆమెకు ఇవ్వకుండా అన్యాయం చేశారు....ఈ విషయంపై కే.న విత నాకు అన్యాయం జరిగిందని జిల్లా గిరిజన సంక్షేమ అధికారికి సంబంధిత అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకో కపోవ డంతో, లం బాడి హక్కుల పోరాట సంఘం ఈ విషయంపై స్పందించింది...ఆమెకు న్యాయం జరగాలని పత్రిక ప్రకటన ఇస్తే,వీరులాల్ నాయక్ ఎస్పీ కి పిర్యాదు చేయడం జరిగింది.... ఫిర్యాదు చేయడంలో తప్పులేదు కాని, ఇంటెలి జెన్స్ వర్గాల మిత్రులు సమగ్ర విచారణ జరిపించి ఎవరిది తప్పు ఐతే వారి పై కేసు నమోదు చేయాలి అని మేము డిమాండ్ చేస్తున్నాము..... అందుకే శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈలాంటి తప్పడు రిపోర్ట్ ఇస్తూ గవర్నమెంట్ ను మరియు గిరిజన శాఖను అబ్బాసు పాలు చేస్తున్న ఏసిఎంఓ వీరులల్ పై కేసు నమోదు చేయాలి అని, ఎల్హెపిఎస్ జిల్లా ప్రధాన సలహాదారుడు విష్ణు నాయక్, ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి కందిపాటి వెంకటేష్,కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మంగిలాల్ నాయక్,మాల్ మహానాడు నాయకులు కొప్పుల కిరణ్, మైనార్టీ నాయకులు షేక్ ఆంజద్, ఎల్హెపిస్ మహబూబాబాద్ జిల్లా నాయకులు స్వామి నాయక్, మండల కార్యదర్శి రామచంద్ర నాయక్, కొరవి మండల అధ్యక్షులు భూక్యా హెమ్లు నాయక్,వినయ్ కుమార్ లు పాల్గొన్నారు ...

# అంగన్వాడీ ఆయాల సేవలు మరువలేనివి



**ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి**

బచ్చన్నపేట. ఆగస్టు 30(ప్రజాజ్యోతి):మండలంలోని ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఆయాల సేవలు మరువలేనివని ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి, సూపర్వైజర్ మనోహర అన్నారు. శుక్రవారం మండలంలోని బండనాగారం, అలీంపూర్, కేశిరెడ్డిపల్లి, బోనకొల్లూరులో పని చేసిన ఆయాల పదవీ విరమణ సందర్భంగా వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. వారి సేవలను కొనియాడారు. వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో పని చేసే ఆయాల సేవలు మరువలేనివన్నారు. వారు కేంద్రానికి రాగానే టీచర్ సలహాల మేరకు ఇంటింటికి వెల్లి చిన్నారులను కేంద్రాలకు తీసుకువచ్చే గురుతర బాధ్యత. వారిదే అన్నారు. అదే విధంగా కేంద్రాన్ని, ఆవరణను శుభ్రంగా, పరిశుభ్రంగా తయారు చేసే బాధ్యత వారే మోస్తారని అన్నారు. కిచెన్గార్డెన్ల నిర్వాహణ వారే చూసుకుంటారని అన్నారు. టీచర్ సహ ఆయా కూడ గ్రామాభివృద్ధిలో, కేంద్రాల బలోపేతంలో ముందుంటున్నారని అన్నారు. అందుకే వారి సేవలను ఎప్పుడూ గుర్తుంచుకుంటామన్నారు.వారి శేష జీవితం ఆరోగ్యంగా గడుపాలని వారు ఆకాంక్షించారు. అనంతరం బన్నపేట సెక్టారు పరిధిలోని అంగన్వాడీ టీవర్లు పాల్గొని వారికి సన్మానం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్మండల అధ్యక్షురాలు గణపురం కవిత, జిల్లా నాయకురాలు సుంకోజు రఊక ఆయా గ్రామాల అంగన్ వాడి టీచర్లు , ఆయాలు పాల్గొన్నారు.

# ప్రగతి చక్ర డ్రైవర్లకు అవార్డులు ప్రదానం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 30(ప్రజాజ్యోతి) : వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో వరంగల్ రీజియన్ లెవెల్ లో త్రైమాసిక ప్రగతి చక్ర టిమ్ డ్రైవర్ల విభాగంలో అవార్డుల ప్రధానోత్సవం లో భాగంగా మహబూబాబాద్ డిపో టిమ్ డ్రైవర్లకు రీజినల్ లెవెల్ లో ప్రధమ స్థానంలో వి .శ్రీనివాస్ ఈ/652936, ద్వితీయ స్థానంలో డి.నాగరాజు ఈ/ 653751 ,తృతీయ స్థానంలో ఆర్. బి.సింగ్ ఈ/651276 లకు వరంగల్ రీజినల్ మేనేజర్ విజయ భాను చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ (ఎం) మాధవరావు డిప్యూటీఆర్ ఎం( పి )భాను కిరణ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఇన్చార్జి బౌరవ్ , సెక్యూరిటీ ఆఫీసర్ రవీందర్ మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం శివ ప్రసాద్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులను అభి నందించినారు.డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగస్తులు అందరూ కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని ఎక్కువగా కృషి చేసి డిపోని అభివృద్ధిలోకి తీసుకురావాలని డిపో మేనేజర్ కోరారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 9, రకాల సరుకులను ఉచితంగా ఇవ్వాలి



-వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసన చట్టం చేయాలి

-ఉపాధి పనులు ఆరు గ్యారెంటీలు సం"నికి 12000 కూలీలకు ఇవ్వాలి

-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ డిమాండ్

కేసముద్రం ,ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) : :కేసముద్రం మండలం తాళ్ల పూస పెల్లి గ్రామంలో గుత్తా మేస్త్రీలు కూలీల సదస్సు జరిగింది ఈ సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసనసభ్యులు తీసుకురావాలని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 9 రకాల సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ఉపాధి హామీ పనులను 200 రోజులు పెంచి రోజుకు 600 కూలి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేస్తూ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సదస్సు వ్యవసాయకారి సంఘం జిల్లా నాయకులు గోడిశాల వెంకన్న అధ్యక్షతన జరిగింది వ్యవసాయంలో నూతనంగా వచ్చిన మార్పుల వల్ల కూలీలకు కనీసం 60 రోజులకు మించి పనులు దొరుకుతలేవని ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచాలని తెలిపారు కనీసం వేతనాలు రాక ధరలు పెరగ టంతో కూటగడవని పరిస్థితులను కూలీలు ఎదుర్కొంటున్నారని ప్రజా పంపిణీ చేయాలన్నారు వ్యవసాయ కార్మికులు ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు కోసం ఐక్యంగా హక్కులు సాధించుకోవాలని తెలిపారు అనంతరం పదిమంది గుప్తా మేస్త్రీలను పూలమాలవేసి సత్కరించి వారి సేవలను కొనియాడారు అనంతరం గ్రామ గుత్తా మేస్త్రీల కమిటీని వేశారు సంఘం అధ్యక్షులుగా వాయిదా బేగం కార్యదర్శి ఎన్నుకున్నారు సీనియర్ గుత్తా మేస్త్రి వడ్డేపల్లి వీరమ్మను సన్మానించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ నాయకులు మాద శ్రీనివాస్ గౌడ్ జ్యోతి,మేకల మురళి, తులసి, మొగ్గ వెంకన్న,ఆరె కవిత, నాగుల కాంతమ్మ, కుంట సంపత్, ప్రవీణ్,శారద, రామ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన మహిళలకు శ్రీమంతం



కేసముద్రం,ఆగస్టు 30 (ప్రజాజ్యోతి): మండలంలోనినిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన మహిళకు బానోత్ రేష్మకు తల్లిదండ్రులు లేకపోవడంతో ఆ నిరుపేద గర్భిణీకి సీమంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమలాపురం బడి తండా కు చెందిన అంగన్వాడి సెంటర్లో టీచర్ లలిత, మాజీ వార్డు సభ్యులు గుగులోతు భద్రమ్మ విజయ్,జమలాపురం బడి తండా కు చెందిన అంగన్వాడి ఆధ్వ ర్యంలో అంగన్వాడి సెంటర్లో శ్రీమంతం చేసే కార్యక్రమంలో తండలో ఉన్న తోటి మహిళలనుపిలిచి సీమంతం జరిపించారు. ఈ కార్యక్రమంలో బడి తండ మహిళలు పాల్గొన్నారు.

# ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ మాథ్స్ సైన్స్ టెస్టుల్లో జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించిన దేశబోయిన యజ్ నేష్ కృష్ణ.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 30(ప్రజాజ్యోతి) : మహబూబాబాద్ పట్టణానికి చెందిన దేశ బోయిన కవిత రాధాకృష్ణల కుమారుడు యజ్ నేష్ కృష్ణ జాతీయ స్థాయిలో బంగారు పథకం సాధించడం ఎంతో గర్వంగా ఉన్నదని తెలిపారు ముమ్ముందు ఇంకా ఇలాంటి పోటీ పరీక్షలలో పాల్గొని జాతీయస్థాయిలో మన మహబూబాద్ పేర్లు నిలబెట్టాలని సూచించారు. 2023-2024 విద్యా సంవత్సరంలో నిర్వహించిన ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ మాథ్స్ సైన్స్ పోటీపరీక్షల్లో ఏకశిలా ఏంజెల్స్ విద్యార్థి దేశబోయిన యజ్ నేష్ కృష్ణ జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ పొందిన విద్యార్థికి ఈరోజు పాఠశాల ప్రిన్సిపాల్ కె రమేష్ రెడ్డి మెడల్స్ సర్టిఫికెట్స్ తో సత్కరించారు. 9వ తరగతి చదువుతున్న విద్యార్థి దేశబోయిన యజ్ నేష్ కృష్ణ 'మ్యాథ్స్ ఒలంపియాడ్ లో "జాతీయస్థాయిలో ఉత్తమప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాడు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరువీరిని ఆదర్శంగా తీసుకొని 2024 -2025 విద్యా సంవత్సరంలో మరింత మంది ర్యాంకులు సాధించాలనితెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రమేష్ రెడ్డి ఇన్చార్జిలు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పథకాలు సాధించిన ఆసియాను అభినందించిన టీజీఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ నీరజారెడ్డి ....





హన్మకొండ, ఆగస్ట్30( ప్రజా జ్యోతి): కర్ణాటకలో రాష్ట్రంలో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో పథకాలు సాధించిన ఆసియాను టీజీఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ నీరజారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నీరజారెడ్డి మాట్లాడుతూ మహిళలు బాలికల పట్ల సమాజంలో జరుగుతున్న సంఘటనలకు చెక్ పెట్టాలంటే ఆత్మరక్షణ ఎంతో అవసరం అని ఆసియా ను ఆదర్శంగా తీసుకొని చదువుతోపాటు ఆత్మ రక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ వంటి విద్యలు అందరూ అలవర్చుకోవాలని ఇంటర్నేషనల్ స్థాయిలో బంగారు కాంస్యం పథకం సాధించిన ఆసియా తమ కళాశాలలో చదువుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఇలాంటి పథకాలు మరిన్ని సాధించి ఇటు కళాశాలకు వాటి తల్లిదండ్రుల పేర్లను నిలబెట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తో పాటు పీఈటిలు, ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు .

# నేడు గణపతి నవరాత్రి ఉత్సవాల సన్నాహక సమావేశం

- వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు

- ములుగు రోడ్డు లోని వెంకటేశ్వర గార్డెన్లో నిర్వహణ

- గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, విగ్రహ తయారీ దారులకు ఆహ్వానం



వరంగల్ సిటీ, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి): సెప్టెంబర్ 07వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ వారి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గణేష్ విగ్రహ తయారీదారులతో ములుగు రోడ్డులోని వేంకటేశ్వర గార్డెన్ లో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు మట్వాడ సిఐ తుమ్మ గోపి తెలిపారు. ఈ సమావేశానికి వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ సలీమా, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ హాజరవుతారు. కావున నగర పరిధిలోని అన్ని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గణేష్ విగ్రహ తయారీ దారులు ఈ సమావేశంలో పాల్గొని పోలీసు ఉన్నత అధికారుల సలహాలు, సూచనలు పాటించి గణపతి నవరాత్రి ఉత్సవాలు సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

# ఊరు, వాడ పోచమ్మ బోనమెత్తే

-మెట్టుపల్లిలో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాల పండుగ
-పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి
-భక్తాంజనేయ స్వామి గుడి చైర్మన్ పెండెం రాజేందర్

మొగుళ్లపల్లి ఆగస్టు 30 ప్రజా జ్యోతి :ఊరు, వాడ పోచమ్మ బోన మెత్తింది. మెట్టుపల్లి గ్రామంలో గ్రామస్తులంతా అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాల పండుగను నిర్వహించుకున్నారు. ఆ గ్రామంలో పురాతనం నుంచి వస్తున్న సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ..గ్రామంలోని ప్రజలందరూ సామూహికంగా ఒకేరోజు పోచమ్మ తల్లి దేవతను కొలవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో పోచమ్మ గుడి దేవాలయానికి రోడ్డు మార్గం సరిగా లేని కారణంగా అక్కడికి భక్తులు వెళ్లేందుకు గతంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారు. ఇట్టి విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లడంతో.. అక్కడికి భక్తులు సులువుగా వెళ్లేందుకు 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులను మంజూరు చేసి, సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు గ్రామస్తులు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పంచాయతీ సెక్రెటరీ రాధిక గత వారం రోజుల నుంచి గ్రామంలో పారిశుద్ధ్య పనులను చేపట్టి గ్రామాన్ని సుందరీకరించారు. వీధిలైట్లతో గ్రామం కాంతులు వెదజల్లేలా కృషిచేసి..శానిటేషన్ పనులను నిరంతరం కొనసాగిస్తున్న పంచాయతీ సెక్రెటరీ రాధికను గ్రామ పెద్దలు అభినందించారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి అర్చకులు



పంబాల వారి మంత్రోచ్ఛారణలు, పోచమ్మ తల్లి పూనకాలతో మహిళలు, డప్పు చప్పుళ్ళ మధ్య కోలాహలంగా..పండుగ వాతావరణంలో బోనాలతో మహిళలు ర్యాలీగా పోచమ్మ తల్లి దేవాలయానికి వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. అనంతరం పాలకాయ కొట్టి.. యాట పోతులను, కోడి పిల్లలను హారతినిచ్చారు. ఈ సందర్భంగా భక్తాంజనేయ స్వామి గుడి చైర్మన్ పెండెం రాజేందర్ మాట్లాడారు. పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామంలోని ప్రజలంతా సుభిక్షంగా, పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో జీవితాంతం సుఖ సంతోషాలతో, నిండు నూరేళ్లు జీవించాలని ఆ పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ స్వామి గుడి గౌరవ సభ్యులు కొమురోజు శ్రీనివాస్, ఏకాంబ రామారావు, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మంద సుధాకర్, యార సమ్మయ్య, గజ్జి రాజు, తెప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మెడికల్ క్యాంపులు నిర్వహించాలి



జిల్లాలోని అన్ని వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారంవైద్య పరీక్షలు చెపట్టాలి
వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలి
మహిళా శక్తి పథకం అమలుకు పకడ్బందీ చర్యలు
జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 30(ప్రజాజ్యోతి) : శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు,ఎంపిడిఓలు, మెడికల్ ఆఫీసర్లు,వార్డెన్లు, సంబధిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విష జ్వరాలు ఎక్కువగా నమోదు అయ్యే గ్రామాలు, పట్టణాల్లో, వార్డుల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఎస్సి, ఎస్టీ, బీసీ, గిరిజన, మైనార్టీ, అన్ని సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం వారం రోజులకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.మున్సిపల్ పరిధి, పట్టణ పరిధి లలో ప్రతి రోజు ఉదయం సానిటేషన్, ఫాగింగ్, పరిశుభ్రత, విష జ్వరాల నియంత్రణపై తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాలకు కేటాయించిన ప్లాంటేషన్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి పథకం అమలుకు సంబంధిత అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, డిపిఓ హరిప్రసాద్, జిల్లా వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సిపిఓ సుబ్బారావు, ఏ డి ఎస్ ఎల్ ఆర్ నరసింహమూర్తి, డీడీ గ్రౌండ్ వాటర్ సురేష్, డి ఏ ఓ విజయనిర్మల, డిహెచ్ఎస్ఓ మరియన్న, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదులు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# పదవి విరమణ పొందుతున్న హోం గార్డ్ ఆఫీసర్ జె.వెంకన్న గారికి ఎస్పీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 30(ప్రజాజ్యోతి) : పోలీస్ శాఖలో గత ముప్పై ఐదు సంవత్సరాలుగా హోం గార్డ్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న హోమ్ గార్డ్ ఆఫీసర్ జె. వెంకన్న కు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతులమీదుగా ఘనంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.వెంకన్న ప్రస్తుతం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో విధులు నిర్వహించడం జరిగింది.ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, వెంకన్న కు మెమెంటో అందించి పూలమాల వేసి,శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, డోర్నకల్ సీఐ రాజేష్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సీసీ చంద్ర కాంత్, ఎస్.పి డ్రైవర్ రమేష్, గన్ మెన్ యాకయ్య,సురేష్,హెూమ్ గార్డ్ సంపత్ పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాలు అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

నర్సంపేట/ప్రజాజ్యోతి



: నర్సంపేట పట్టణం లోని అంగని వాడి కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు, భోజన నమోదు లు, టైం టేబుల్, భోజన మెనూ, ఫుడ్, స్టాక్, అంతే కాకుండా అంగన్ వాడి లో ఇచ్చే గుడ్డు నాణ్యత ను స్వయంగా పరిశీలించారు, ప్రి స్కూల్ పిల్లల హాజరు, గర్భిణిలు, బాలింతల హాజరు నమోదు లు , ఎం హెచ్ టి ఎస్ మొబైల్ యాప్ లో పరిశీలించారు.అంతే కాకుండా అంగని వాడి కేంద్రములో ఉన్న పిల్లల,ఎత్తుల,బరువులు స్వయంగా పరిశీలించారు. ఎన్ హెచ్ టి ఎస్ మొబైల్ యాప్ లో, లోప పోషణ ఉన్న పిల్లలు ఎవరు ఉన్నారో యాప్ లో చెక్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ నివేదికల గురించి అడిగారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ ను క్రమంగా చేపట్టి ఖచ్చితమైన పిల్లల ఎత్తులు, బరువులు నమోదు చేయాలని సర్వే లోని తేడాలు ఉండరాదని అంగన్ వాడి టీచర్లను ఆదేశించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నర్సంపేట ఇంచార్జ్ ఎమ్మార్వో, ఆర్ఐ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జనగామ లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు

జనగామ జిల్లా ఆగస్టు 30(ప్రజా జ్యోతి):-శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి - హిందూ జ్ఞాన వేదిక - త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు పోలోజు నర్సి ంహా చారీ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీకృష్ణ జన్మాష్ట మి వేడుకలలో భాగంగా శుక్రవారం రోజు పల్లకి ఉత్సవ ఊరేగింపు కా ర్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి నుండి నేటి వరకు పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానులవారు ఈరోజు పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్యల ,సన్నాయిల తో , భగవద్గీత శ్లోకాలతో, జయ ద్వానాల మధ్యల జనగామ వివర్స్ కాలనీ పురవీధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జనగామ వివర్స్ కాలనీ నుండి గ్రీన్ మార్కెట్ వరకు ఈ కార్యక్రమం జరిగింది హిందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో తెలిపిన రహస్యమైన విలువైన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని బుద్ధికి జ్ఞాన తేజస్సు కలిగించుకొని ఆ కృష్ణ పరమాత్మ లోనికి ఐక్యం కావాలని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిం చామన్నారు. ఈ కార్యక్రమం జనగామ, భువనగిరి, చేర్యాల కమిటీ సభ్యు



లు మరియు వివర్స్ కాలనీ భక్తులు, చిలుమోజు సోమయ్య, ఎనగందుల వెంకటేష్, రవీందర్, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ ఏస్ఐ , సంతోష్, మ ల్లేష్, పోలోజు ఉప్పయ్య, కానుకయ్య, శ్రీనివాస్, రాజు, మురళి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు

## సాయిబాబా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



ఏటూరునాగారం, ఆగస్టు 30(ప్రజా జ్యోతి) :శరత్ మ్యాక్సీ విజన్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హన్మకొండ వారిచే శుక్రవారం, బాబా దేవాలయం వద్ద ,,ఉచితంగా కంటి పరీక్షలు నిర్వ హించా రు . ప్ర జలు, 105 మంది సద్విని యోగం చేసుకుని, వారి యొక్క కంటి శుక్లాలను, లోపాలను, అలాగే కంటి చూపుతో బాధపడేవారు, పరీక్షలు చేసుకున్నారు. కొంత మ ంది విపరీతంగా కంటి చూపుతో , బాధపడేవారిలో.ఇందులో 10 మందికి ఆపరేషన్ నిమిత్తం పట్టణం లో గల, వారి వైద్యశాల కు పంపించారు.అంతేకాకుండా మగ్గం, ఎంబ్రాయిడరీ వర్క్ నేర్చుకుంటున్న మహిళలు కూడా పరీక్షలు చే యించుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆప్తమాలిక్ డాక్టర్ లు,నవీన్ ఏటూరునాగారం ఐ గేర్ వైద్యశాల డాక్టర్ రాహుల్,కో ఆర్డినేటర్ లు, హంషాల్, సతీశ్, ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ తో పాటు, ఉపాధ్యక్షుడు కుమార స్వామి,సహాయ కార్యదర్శి గంజి రమేష్, ప్రధాన కార్యదర్శి బచ్చు సతీష్, కోశాధికారి వెంకట్రావు, ఖాతా యాద గిరి, జగదీష్, గండేపల్లి నర్సయ్య,. రెబ్బల లక్ష్మణ్, ఆకుల రాం నర్స య్య, ఆర్ సిటీ ఫ్యాకల్టీ బషీర్, ఆనంతుల రజిత, సృజన,తదితరులు పాల్గొన్నారు.

## ధరావత్ రాజు నాయక్ ని సన్మానం చేసిన బిజెపి మండల నాయకులు



జనగామ జిల్లా ఆగస్టు 30(ప్రజా జ్యోతి ):-ఈరోజు బిజెపి మండల అధ్యక్షులు రంగు మురళి మరియు దళిత మూర్చ మండల అధ్య క్షులు బుచ్చల కొమురెల్లి ఆధ్వర్యంలో జనగామ జిల్లా కార్యదర్శిగా మరియు జనగామ అసెంబ్లీ సభ్యత్వ నమోదు కన్వీనర్ గా ని య మితులైనసందర్భంగా ధరావత్ రాజు నాయక్ ని మర్యాద పూ ర్వ కంగా కలిసి శాలువా తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలపడం జ రిగింది ...ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి బైర గు ని ఆంజనేయులు మండల కార్యదర్శి మెతుకు సిద్ధులు పాతూరి నారాయణరెడ్డి శ్రీనివాస్ సుధాకర్ శివ ఎర్రబోతుల విజయకుమార్ మాచర్ల మనోహర్ వంగ సంపత్ తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ ను కలిసిన ఎంపీ కడియం కావ్య



వరంగల్ సిటీ, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):వరంగల్ లోక్ సభ ఎంపి కడియం కావ్య జిల్లా కలెక్టర్ సత్య శారదను శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి విచ్చేసిన ఎంపీను కలెక్టర్ సాదరంగా ఆహ్వానించారు. జిల్లాలోని పలు అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పనుల అమలు తీరుపై ఇరువురు చర్చించారు. జిల్లాలో అభివృద్ధి పనులు, వరంగల్ ఎయిర్ పోర్ట్, ఆర్కియాలజీ సర్వే తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించడం జరిగింది.

## చిన్నారులను ఆశీర్వదించిన గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం,ఆగస్టు 30, (ప్రజాజ్యోతి): కేసముద్రం మండల కేంద్రం లోని హరిహర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కేసముద్రం పట్టణం కి చెందిన సంయుక్త- సందీప్ ల కుమార్తె సాత్విక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణలో, కుమారుడు ఓం దీప్ పంచ కట్టు వేడుకలో పాల్గొని చిన్నారులు నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఉండాలని,ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా వారికి ఉండాలని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం,సాయి గౌడ్, గాజుల రవి,గంది వీరేందర్,చాగంటి శ్రీను, కొండేటి కళాధర్, తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్ళపల్లి మండలంలో ఇసుక డంపు సీజ్

-రెవెన్యూ, పోలీస్ జాయింట్ ఆపరేషన్ లో యాక్షన్

మొగుళ్లపల్లి ఆగస్టు 30 ప్రజా జ్యోతి :మొగుళ్లపల్లి మండలంలో ఇసుక డంపుపై మొగుళ్ళపల్లి రెవెన్యూ, పోలీసులు జాయింట్ యాక్షన్ ఆపరేషన్ నిర్వహించి ఇసుక డంపును సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామపంచాయతీ పరిధిలోని బద్దంపల్లి శివారులో ఇటీవల కొందరు వ్యక్తులు చట్ట విరుద్ధంగా ఇసుకను డంపు చేశారు. ఆ డంపును ఇతర ప్రాంతాలకు తరలించే క్రమంలో సమాచారం తెలుసుకున్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి పోలీసుల సహకారంతో అక్రమంగా నిలువ చేసిన 25 ట్రిప్పుల ఇసుక డంపును మొగుళ్ళపల్లి మండల తహసీల్దార్ సునీత ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు ఆర్ఐ సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఇసుక డంపును స్వాధీనం చేసుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తరలిపోకుండా కొర్కిశాల పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ కు అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్ పాల్గొన్నారని, మొగుళ్లపల్లి మండలంలోని వాగుల నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలి

– జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా



వరంగల్ సిటీ, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి): వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో బి సి, ఎస్సి, వెల్ఫేర్ హాస్టల్స్ మరియు కెజీబీవి, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టళ్ల ప్రిన్సిపల్స్ మరియు రిజినర్ కో-ఆర్డినేటర్స్ తో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దాలని కార్పొరేట్ పాఠశాల వాతావరణాన్ని కలిగిఉండేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో పరిశుభ్రంగా ఉండేలా చూడా లని, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలపై ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని ఆర్సివో, ప్రిన్సిపల్స్ లను ఆదేశించారు. పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. హాస్టల్స్ లో కంప్లయింట్ బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలకి ఎలాంటి అసౌకర్యాలున్న, ఆహారం అందించుటలో లోపాలు ఉన్నట్లయితే వివరాలు రాసేలా కంప్లయింట్ బాక్స్ లు విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆ కంప్లయింట్ బాక్స్ తాళం చెవులు నా వద్దనే ఉంటాయి అని వాటిని నేనే తెరిచే అవకాశం ఉందని, పిల్లల పేర్లు, వారు రాసిన స్లిప్స్ గోప్యంగా ఉంచుతానని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచేలా చూడాలని, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య మరింత పెరగాలంటే ఇప్పటి నుండే తదనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బాలురు మరియు బాలికలు ఆశ్రమ పాఠశాలలో చదువుతో పాటు సమాజంలోని స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని విద్యార్థులు, టీచర్లు స్నేహ భావంతో మెలిగే వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఉందని, జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ ను ఏ సమయంలోనైనా, రాత్రి వేళల్లో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, అధికారుల్లో అలసత్వాన్ని సహించేది లేదని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆర్సివో స్వరూప రాణి, ట్రైబల్ వెల్ఫేర్( డిసివో) పర్వతగిరి అపర్ణ, జిల్లా విద్యా శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిబీసీడిఓ పుష్పాలత, డిఎస్సిడిఓ భాగ్యలక్ష్మి, వర్ధన్నపేట సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు : నగర మేయర్ గుండు సుధారాణి

**వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ కల్పన పట్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన మేయర్....**

**గ్రేటర్ వరంగల్ లోని 24 నిమజ్జన ప్రాంతాల్లో ఘనంగా ఏర్పాట్లు**

**జీ డబ్ల్యూ ఎం సి కమీషనర్ తో కలిసి ఏర్పాట్ల పై సమావేశం....**



వరంగల్ తూర్పు ఆగష్టు 30 ప్రజాజ్యోతి :గణేష్ ఉత్సవాలు నిమ జ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో గణేష్ ఉత్సవాలు నిమజ్జనానికి బల్దియా వ్యాప్తంగా చేయాల్సిన ఏర్పాట్ల పై వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పాలొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ 66 డివిజన్ ల వ్యాప్తంగా వినాయక చవితి కి చేయాల్సిన ఏర్పాట్లతో పాటు నిమజ్జనానికి కుడా ఏర్పాట్లు చేయాలని వినాయక చవితి పండుగ ను రాష్ట్ర వ్యాప్తం గా వైభవోపేతంగా నిర్వహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారని గుర్తు చేసిన మేయర్ వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందజేయడం పట్ల మేయర్ ముఖ్య మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రతి సంవత్సరం బల్దియా నేతృత్వంలో అన్నిచర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, ఈ సాం ప్రదాయాన్ని కొనసాగిస్తూగణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు గాను బల్దియా పరిధిలోని హన్మకొండ, వరంగల్ లోని 24 నిమజ్జన ప్రాం తాల్లో ఏర్పాట్లను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కట్ట మల్లన్న చెరువు చిన్న వడ్డపల్లి చెరువు, కోట చెరువు, ఉరుసు గుట్ట చెరువు, బెస్తం చెరువు, పెద్ద చెరువు, అగర్తల చెరువు, బంధం చెరువు, సిద్దేశ్వర గుండం, చల్లా చెరువు గోపాల్ పూర్ చెరువు భీమారం చెరువు హసన్పర్తి పెద్ద చెరువు తదితర చెరువులలో ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు.గణేష్ విగ్రహాల సునాయాసంగా నిమజ్జన నిమిత్తం 24 క్రేన్ లతో పాటు ప్రత్యేకంగా హైద్రాబాద్ లో ఉపయోగించే విధంగా 2 భారీ క్రేన్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు.బల్దియా ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లలో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, బారికేడ్లు, ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. నిమజ్జనానికి ఐదు రోజుల ముందే గుర్రపు డెక్కను చెరువుల నుండి తొలగించాలని ఆదేశించారుభక్తులకు ఇబ్బందులు కలగకుండా అంతర్గత రహదారుల్లో గుంతలను పూడ్చడం తోపాటు డస్టింగ్ వేయాలని, సానిటేషన్ పక్కగా జరగాలన్నారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా చూడాలని, చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉండేలా సంసిద్ధం గా ఉండాలని, పోలీసుబందోబస్తు, నీటిపారుదల, ఎలక్ట్రికల్ , అగ్నిమాపక శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాలని మేయర్ అన్నారు.కమీషనర్ మాట్లాడుతూ వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించిన పనుల సంబంధిత అంచనాలు ఏ ఈ లకు గల ప్రాంతాల (నిమజ్జన పాయింట్) వారిగా వెంటనే తయారు చేసి అందజేయాలని కార్పొరేషన్ లోని అన్ని విభాగాల అధికారులు సమన్వయం తో పని చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులు నిమజ్జనానికి సంబందించిన రూట్ మ్యాప్ సిద్దం చేసుకొని ఉండాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర రాజయ్య సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడే కర్ డిప్యూటీ కమిషనర్లు కృష్ణా రెడ్డి రవీందర్ ప్రసన్న రాణీ తదితరులు పాల్గొన్నారు

# రైతు రుణమాఫీపై ఐఓబి బ్యాంకును సందర్శించిన కలెక్టర్



వరంగల్ సిటీ, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి): రైతు రుణమాఫీ వివరాల తనిఖీలో భాగంగా మామునూరు లోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ బ్రాంచిని శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకులో ఎంతమందికి రుణమాఫీ వర్తించింది, ఎంతమందికి రెన్యువల్ చేశారు, ఇంకా ఎంతమందికి రెన్యువల్ చేయాల్సి ఉంది, రెండు లక్షల కంటే ఎక్కువ ఉన్న రైతులు, అలాగే ఆధార్ నంబర్ తప్పు సరి చేయుట, పట్టాలో పేరు మరియు ఆధార్ లో ఉన్న పేరు ఒక విధంగా లేకపోవడం వలన రుణమాఫీ కానీ రైతుల వివరాలు బ్రాంచ్ మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల నిర్ధారణ కొరకు మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి కుటుంబ సభ్యుల వివరములు అందజేయాలని తెలిపారు. అలాగే పట్టాదారు పాస్ పుస్తకము నంబర్లు తప్పు మరియు రైతు పేరు ఆధార్ నెంబర్ లో ఉన్న పేరు మిస్ మ్యాచ్ అవ్వడం మొదలగునవి బ్యాంక్ మేనేజర్ సరిచేస్తారని తెలియజేశారు. అలాగే అక్కడికి వచ్చిన రుణమాఫీ అయినటువంటి రైతులతో, రెన్యువల్ చేసుకున్న రైతులతో మాట్లాడి పంట రుణము పొందిన డబ్బులతో ఏవిధంగా వారి వ్యవసాయ పనులు చేసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. రైతులు కూడా మళ్లీ పంట రుణము పొంది ఆ డబ్బులు ఎరువులకు మరియు పురుగుమందుల కొనుగోలుకి ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా కో ఆపరేటివ్ అధికారి ఏం సంగీత, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హెచ్ రాజు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నరసింగం, వ్యవసాయ అధికారి రవీందర్ రెడ్డి మరియు బ్యాంక్ అధికారులు ఉన్నారు.

# గంగారం మండలం లోమంత్రి సీతక్క పలు అభివృద్ధి కార్యక్రమాలపై శంకుస్థాపన

గంగారం ఆగస్ట్ 30 (ప్రజా జ్యో తి):



గంగారం మండలంను శని వారం ఉదయం 11 గంటలకు వె ంకమ్మ గుంపు బీటి రోడ్డు కోడిశెల మిట్ట నుండి పంది పంపుల రోడ్డు గంగారం నుండి కామారం వరకు డబుల్ రోడ్డు కుమ్మ ట్లోగూడం పె ద్దచెరువు బ్రిడ్జి మర్రిగూడ ఎక్స్ రోడ్డు మర్రిగూడెం వాగు బ్రిడ్జి కామారం నుండి బర్ల గుంపు వరకు రోడ్డు దేవస్థానం అభివృద్ధి శంకుస్థాపన పనులు పలు అభివృద్ధి కా ర్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీ ణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీమతి దనసరి అనసూర్య సీతక్క ప్రారంభించనున్నారు ఈ కార్యక్రమంలో గంగా రం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మండల నాయకులు జిల్లా నాయకులు యూత్ నాయకులు మహిళా నా యకులు మాజీ జెడ్పిటిసి ఎంపీపీ వైస్ ఎంపీపీ ఎంపీటీసీలు సర్పం చులు సర్పంచులు వార్డ్ మెంబర్లు గ్రామస్తులు సీతక్క అభిమానులు సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గారు కోరారు

# అంగన్వాడి కేంద్రాల అప్ గ్రేడేషన్ పనులు నాణ్యత తో చేపట్టాలి



## అదనపు కలెక్టర్ : పింకేష్ కుమార్

పాలకుర్తి / కొడకండ్ల (జనగామ) : ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) : అంగన్వాడీ కేంద్రాల అప్ గ్రేడేషన్ పనులను నాణ్యతతో చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. పాలకుర్తి మండలంలోని ధర్దేపల్లి, కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామాలలో శుక్రవారం అంగన్వాడి అప్గ్రేడేషన్ పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు. దర్దేపల్లి గ్రామపంచాయతీ లో ఫ్రైడే సందర్భంగా డ్రై డే కార్యక్రమం అమలు తీరును మండల స్థాయి అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. పరిసరాల్లో చెత్త చెదారం ఎప్పటికప్పుడు తొలగించాలని, లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవకుండా చదును చేయాలన్నారు. గ్రామాలలోని పరిసరాల్లోనూ ఇండ్లలోను దోమలు గుడ్లు పెట్టకుండా టైర్లు, పాత వస్తువులు, కూలర్లు, కొబ్బరి బోండాలు వంటివి తొలగింపజేస్తూ నిల్వ ఉన్న నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం చేపడుతున్న డ్రై డే కార్యక్రమ ఉపయోగాన్ని ప్రజలకు వివరిస్తూ అవగాహన పరచి, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. దోమ లార్వా పెరగకుండా మురుగు కాలవల్లో ఆయిల్ బాల్స్ వేయించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో దోమలను పారద్రోలేందుకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. అనంతరం కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామంలో పర్యటించి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జయంతి, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల ఆధ్వర్యంలో శ్రమదానం



కేసముద్రం, ఆగష్టు 30(ప్రజాజ్యోతి):కేసముద్రం స్టేషన్ లో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పరిసరాలను శుభ్రం చేసేందుకు టీయూడబ్ల్యూజే హెచ్ 143యూనియన్(కేసముద్రం పాత్రికేయులు) ముందుకొచ్చారు. హై స్కూల్ ఆవరణలో రాకపోకలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బంది పడుతుండగా టియూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ మండల అధ్యక్షుడు ఎసల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు శ్రమదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య,స్థానిక ఎస్ఐ మురళీధర్ రాజ్ పాల్గొని పారతో మొరం చదును చేశారు. అనంతరం పాత్రికేయులు,విద్యార్థులతో కలిసి సిఐ మరియు ఎస్ఐ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సిఐ సర్వయ్య మాట్లాడుతూ.. కేసముద్రం పాత్రికేయులు తమ ఉదార స్వభావంతో స్పందించి వర్షాలకు పాఠశాల ఆవరణలో నీటి నిల్వలకు ఎలాంటి తావు లేకుండా మొరంపోసి చదును చేయడం అభినందనీయమన్నారు. గతంలో వీరు కరోనా కష్టకాలంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులను అందజేయ డం, వివిధ పాఠశాలలలో ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం సంతోషకరమన్నారు. పాత్రికేయుల శ్రమదానం,వారి సేవా భావం చూసి మండలవాసులు అలాగే ఉపాధ్యాయులు ఎంతగానో మెచ్చుకున్నారు. శభాష్ పాత్రికేయులారా అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గాజులరవి,వేల్పులరేవంత్,రవిచంద్ర,యాకన్న,రాజు,మహేందర్,వంశీ,ప్రధానోపాధ్యాయులు బందెల రాజు,శ్రీనివాస్,మధు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



### అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

పాలకుర్తి ఆగస్టు 30( ప్రజా జ్యోతి ): వర్షాకాలం సజనల్లో వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని చెత్త చెదారం ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు .మండలంలోని దర్దెదపల్లి గ్రామ పంచాయతీలో డ్రై డే అమలు తీరును, మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని, పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలోని ఇండ్లలో పరిసరాల్లోనూ దోమలు గుడ్లు పెట్టకుండ టైర్లు, పాత వస్తువులు, కూలర్లు, కొబ్బరి బోండాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం చేపడుతున్న డ్రై డే కార్యక్రమ ఉపయోగాన్ని ప్రజలకు అవగాహన కల్పించి ప్రచారం చేపట్టాలన్నారు.దోమ లార్వా పెరగకుండా మురుగు కాలవల్లో ఆయిల్ బాల్స్ వేయించాలని దోమలను పారద్రోలేందుకు ఫాగింగ్ చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జయంతి,పంచాయతీ ,ఎం పీడీవో రాములు, కార్యదర్శి వెంకటాచారి, అంగన్వాడి సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి



కేసముద్రం ,ఆగస్టు 30 (ప్రజాజ్యోతి): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రాల్లోని సిపిఐ కార్యాలయం (ధర్మన్న భవన్) లో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి రాగానే అధిక ధరలను నియంతిస్తామని చెప్పిన బిజెపి సర్కార్ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ధరలను విపరీతంగా పెంచిందన్నారు. నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడం వలన సామాన్య ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు రాయితీలు కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలపై భారం మోపడం సరైంది కాదన్నారు. తక్షణమే నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కేసముద్రం మండల కేంద్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. రోడ్లన్నీ గుంతలుగా మారి వర్షం వచ్చినప్పుడు వాటిలో నీరు చేరడంతో ప్రయాణికులు ఇబ్బంది పడడంతో పాటు ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు. ఈ ప్రభుత్వమైనా దృష్టి సారించి రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. పునః ప్రారంభించిన బస్టాండ్ లో కనీస సౌకర్యాలు లేకపోవడం వలన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ అభివృద్ధికై ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని అన్నారు. రాబోయే రోజుల్లో మండలంలోని వివిధ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 2న మహబూబాబాద్ కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోజువారి చిట్టి నడిపే యజమానుల దాడులు, బాధితుడి ఆవేదన.



హనుమకొండ జిల్లా, కమలాపూర్ ఆగస్ట్ 30 ( ప్రజాజ్యోతి ) : కమలాపూర్ మండల కేంద్రంలోని రోజువారి (గిరి గిరి) చిట్టి నడపే యజమానులు చిట్టి తీసుకున్న వారుకి ఇచ్చిన ఒకటి, రెండు వాయిదాలలో డబ్బులు చెల్లించకపోవడంతో వారిపై దాడులు నిర్వహించడం సరి అయింది కాదని ప్రజలు అంటున్నారు... మౌటం శ్రీనివాస్ అనే వ్యక్తి దగ్గర కొత్తకొండ రవి, తండ్రి: చేరాలు, గ్రామం. కమలాపూర్ అనే అతను అవసర నిమిత్తం 40 వేల రూపాయలు అప్పుగా తీసుకుని వాయిదాల పద్ధతి లో చెల్లించుటకు అంగీకరించాడు.. అతను రెండు వాయిదాలు చెల్లించిన తర్వాత ఆరోగ్యం బాగు లేకపోవడంతో సకాలంలో డబ్బులు చెల్లించ లేని పరిస్థితుల్లో ఉన్నానని మౌటం శ్రీనివాస్ కు తెలిపాడు.. కొద్దిరోజుల తర్వాత మౌటం శ్రీనివాస్, తిమ్మాపూర్ సమ్మయ్య, బాలాజీ రాజేందర్, ముగ్గురు కలిసి కొత్తకొండ రవి ఇంటి వచ్చి ఆటోను దౌర్జన్యంగా లాక్కొని వెళ్లారు.. ఆ డబ్బులు చెల్లిస్తేనే ఆటో ఇస్తానని బెదిరిస్తున్నారాని తెలిపారు... నేను ఆటో నడుపుకొని జీవిస్తున్న నాకు అతన్ని డబ్బులు ఎలా చెల్లించాలో అర్థం కావడం లేదు ఆటో నడపకపోవడంతో కుటుంబం గడవని పరిస్థితులలో చిక్కుకుందని వాపోయాడు...

# నిబద్ధతతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన చేయాలి





**– హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య**

**– బల్దియా కమిషనర్ తో కలిసి క్షేత్రస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన....**

హన్మకొండ జిల్లా ప్రతినిధి , ఆగస్టు30 ( ప్రజా జ్యోతి):నిబద్ధతతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన జరపాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.జీ డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను శుక్రవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిధి లోని ముచ్చర్ల ప్రాంతంలో గల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఆమోదించు ప్రక్రియను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా ఎల్1 స్థాయిలో రెవిన్యూ విభాగానికి చెందిన అధికారులు ఇరిగేషన్ అధికారులు పరిశీలిస్తారని ఎల్ 2 స్థాయిలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ లు ధ్రువీకరణ జరుపుతారని ఎల్3 స్థాయిలో కమిషనర్ లేదా డిప్యూటీ కమిషనర్ లు నిర్ధారణ చేస్తారని హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఎల్ ఆర్ఎస్ లక్ష్యాన్ని త్వరగా పూర్తిచేయాలని ప్రధానంగా ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లో ఉన్న ప్రాంతాల పైన ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు.ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పర్యటన అనంతరం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ మినీ సమావేశ మందిరంలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల ఆమోదం క్షేత్ర స్థాయి స్థితిగతులు దరఖాస్తుల పురోగతి తదితర అంశాల పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఎల్ 1, 2, 3 దరఖాస్తుల స్థాయి ఆప్ మ్యాప్ లో సూచించ బడుతున్న ఎర్రర్ లు ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి,ఇన్చార్జిసిటీప్లానర్రవీందర్,రాడెకర్డిప్యూటీ కమిషనర్ రవీందర్, టిపిఎస్ లు ఏర్షద్, శ్రీకాంత్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఆధారిత పనులను ఉపాధి





**మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు.**

హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 30, ప్రజా జ్యోతి.:పరకాల మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో వ్యక్తిగత పనులలో భాగంగా ఇంకుడు గుంతలు, ఫారం పాండ్ పనులు, వ్యవసాయ ఆధారిత పనులు, పంట కాలువలు, ఫీడర్ ఛానల్ పనులు గుర్తించి ఇట్టి పనుల అంచనాలు తయారు చేసి పంపాలని ఆదేశించారు .వ్యవసాయ ఆధారిత పనులు మంజూరు అయిన వెంటనే కూలీలతో మాట్లాడి త్వరగా పూర్తి చేయించాలని ఈ పనులతో రైతులకు లాభం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, ఏపీఓ ఇందిర, ఈసీ రజనీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్లు సుమలత, నాగరాజు, అన్ని గ్రామాల పంచాయితి కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కాళోజీ కళాక్షేత్రం పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య



హన్మకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్ట్30(ప్రజా జ్యోతి): హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం పరిశీలించారు.కాళోజీ కళాక్షేత్రంలో ఆడిటోరియం, పెయింటింగ్, టైల్స్, ఎలక్ట్రికల్, ఆర్ట్ గ్యాలరీ, ప్లంబింగ్, తదితర అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా అదనపు పనులు ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, కుడా అధికారులు అజిత్ రెడ్డి, భీమ్ రావు , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

## నవరాత్రుల నిర్వాహకులతో ఎస్సై పరమేశ్వర్ అవగాహన సదస్సు.



ఆత్మకూర్ , ఆగస్టు 30, ప్రజా జ్యోతి.: వినాయక నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని అందరూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఎస్సై పరమేశ్వర్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మాడ్రన్ పోలీస్ స్టేషన్లో ఆత్మకూరు మండలంలో వినాయక నవరాత్రులు నిర్వహించే భక్తులతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో గణనాథునికి కులమతాలకు అతీతంగా అందరు కలిసి వేడుకలు నిర్వహించుకోవాలి. ఏలాంటి ఘర్షణలకు తావు ఇవ్వకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. భక్తులందరూ కలిసి నవరాత్రులు పూజలు నిర్వహించిన అనంతరం అంతే భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలన్నారు. ఈ పండుగైన అందరి కలిసి సంబరాలు నిర్వహించుకుంటేనే ఆనందంగా ఉంటుందన్నారు.

## లిమ్స్ ఆసుపత్రిలో దారుణం

**ఓ పాజిటివ్ రక్తానికి కి బదులుగా ఏబీ పాజిటివ్ రక్తం ఎక్కించిన వైద్యులు**

**రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాకం**

**ప్రాణాపాయ స్థితిలో 23 ఏళ్ల మహిళ**

**రంగారెడ్డి :** ఇబ్రహీంపట్నం: ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యులు చేసిన నిర్వకానికి ఓ మహిళ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం నోముల గ్రామానికి చెందిన ఐతరాజు మేఘన అలియాస్ శోభ(23) అనారోగ్యంతో ఆగస్టు 16న లిమ్స్ ఆసుపత్రిలో చేరింది. ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు రక్తం ఎక్కించాలని తెలిపి ఆమెకు రక్తం ఎక్కించారు. ఆ తర్వాత 17 వ తేది ఆరోగ్యం మెరుగైందని డిశ్చార్జ్ చేశారు. ఇంటికి వెళ్లిన తర్వాత 23వ తేదీన మరల ఆరోగ్యం క్షిణించడం తో హుటాహుటిన ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలి...



ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇచ్చిన ఉద్యోగులు..

భీమదేవరపల్లి ఆగస్టు 30.... టూరిజం కార్పొరేషన్ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన టూరిజం శాఖ ఉద్యోగస్తులు. బుధవారం రాత్రి ముఖ్యమంత్రి నివాసంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో తెలంగాణ టూరిజం కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ప్రతినిధి బృందంలో సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు, ఎన్. బాలమల్లేష్, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టూరిజం కార్పోరేషన్‌లో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఎంప్లాయిస్‌ను క్రమబద్ధీకరించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు సబ్బు రాజమౌళి తెలిపారు. టూరిజం కార్పోరేషన్‌లో పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా సమాన పనికి పమాన వేతనాలు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఆయన తెలియజేశారు. ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపినట్లు ఆయన వివరించారు.

# విష జ్వరాలతో మంచం పడుతున్న ప్రజలు..

పట్టించుకోని వైద్య సిబ్బంది.




ఆత్మకూర్, ఆగస్టు 30, ప్రజా జ్యోతి.:వర్షాకాల సీజన్ కావడంతో విష జ్వరాలకు గురై మంచం పడుతున్నారు. అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించవలసిన వైద్యులు ఎప్పుడొస్తారు ఎప్పుడు పోతారో తెలవక అనారోగ్యానికి గురైన రోగులు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం సబ్ సెంటర్ వైద్యురాలు, వైద్య సిబ్బంది ఎప్పుడు వస్తారు.. ఎప్పుడు పోతారో ఎవరికి తెలియదు అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విష జ్వరాల బారిన పడ్డ కూడా కనీస వైద్య సేవలు అందడం లేదని అప్పులు చేసి ప్రైవేటు ఆసుపత్రులకు పోతున్నామని పెద్దాపూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు పెద్దాపురం సబ్ సెంటర్ ఎప్పుడూ తెరుస్తారో.. ఎప్పుడు మూస్తారో తెలియక గ్రామస్తులతో పాటు అధికారులు కూడా ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై మండల ప్రత్యేక అధికారి రాజేందర్ సబ్ సెంటర్ డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా కూడా సబ్ సెంటర్ తెరుసుకోవడం లేదు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి డాక్టర్ పై చర్యలు తీసుకుని వైద్య సేవలు అందే విధంగా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తగ్గేదే లే..





భూపాలపల్లి బ్యూరో ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలోని పంకెన గ్రామంలో నూతనంగా ఏర్పడిన ఇసుక రీచ్ లో అధిక వసూళ్లు మాత్రం ఆగడం లేదు అక్కడ ఇసుక యజమాన్యం మాత్రం తగ్గేదెలే అన్నట్టుగా వసూళ్లలో ఏమాత్రం తగ్గకుండా అడ్డు అదుపు లేకుండా వసూలు చేయాలని హుకుం జారీ చేశారు. అదే అదునుగా ఇక్కడున్న సూపర్వైజర్ అన్ని తానై రూపాయి తక్కువ కాకుండా ఎక్కువ వచ్చే విధంగా క్వారీ యాజమాన్యానికి వసూలు చేసి రెండు పూలు ఆరు కాయలుగా అభివృద్ధి చేస్తున్నాడు. అటుపై పాత్రికేయులు కవరేజ్ పై వెళ్తే తమ అనుచరులతో ఇష్ట రీతిగా భయభ్రాంతులకు గురిచేసిన పరిస్థితులు సైతం ఉన్నాయి. ఇలాంటి వసూళ్లపై నియమ నిబంధనలు పాటించకుండా ప్రభుత్వ సొమ్మును కాజేస్తూ తమకు నచ్చిన విధంగా క్వారీ నీ నడపడంపై పలు విమర్శలు సైతం నెలకొన్నాయి. ఈ క్వారీ యజమాన్యం చేతులు మారి ఓ ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వెంకట్ అనే అతని చేతిలో పడింది.ఇంకేం తర్వే అన్నట్టుగా మీకేం ఏమీ కాదు నేనున్నా అంటూ రెచ్చిపొండని ఆదేశాలు ఇచ్చారని సమాచారం అలా ఆ క్వారీ పై ఎవ్వరైనా ప్రశ్నిస్తే వారిపై కన్నెర చేయడం ఎంతవరకు సబబు అని ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.అధిక లోడింగ్ తో కనీసం క్వాంట కూడా లారీలు ఎక్కకుండా అధిక లోడ్ చేసి రైట్ రైట్ అంటూ నేరుగా రోడ్లెక్కిస్తున్నారు. ఇలా చేస్తున్న పలిమెల ఇసుక క్వారీ పై ఉన్నత అధికారులు స్పందించి పంకెన క్వారీ లో జరుగుతున్న తీరును పరిశీలించి రౌడిల్లాగా వ్యవహరిస్తున్న ఇసుక క్వారీ సిబ్బందిపై చర్యలకు పూనుకోవాలని అక్కడున్న టిఎస్ఎండిసి అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుందనీ ఇద్దరు కుమ్మక్కై ఈ వసూళ్లకు పాటుపడుతున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ ప్రాంత సహజ వనరులను కొల్లగొడుతూ ఇష్ట రీతిన వ్యవహరిస్తున్న క్వారీ యజమాన్యంపై చర్యలు తీసుకొని సహజ వనరులు దోపిడీ కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని ఈ ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# కొత్త సారధులు ఎవరు...



**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల నియామకంలో ఆయా పార్టీ అధిష్టానాలు దోబూచులాడు తున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి నియామకం తర్వతే కలమదళం సారథిపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తుండగా.. బీజేపీ, బీఆర్ఎస్ పొలిటికల్ స్టెప్స్ పరిశీలించి? ఆ పార్టీల యాక్టవిటీస్‌పై ఓ అంచనాకు వచ్చాకే పీసీసీ బాస్ ఎవరన్నది తేల్చాలని కాంగ్రెస్ తాజాగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. శుక్రవారం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క్, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఏఐసీసీ పెద్దలు భేటీ అయిత తర్వాత ఒకటి రెండు రోజుల్లో పీసీసీ చీఫ్‌పై తేల్చేస్తామని చెప్పినా? మరో ఏడాదిపాటు సీఎం రేవంత్‌రెడ్డినే పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగించి.. ఆ తర్వాత కొత్త వారిని నియమిస్తే ఎలా ఉంటుందనే ప్రతిపాదన పరిశీలిస్తున్నట్లు తాజాగా టాక్ వినిపిస్తోంది.ప్రస్తుతం పీసీసీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి పదవీ కాలం నెల రోజుల క్రితమే పూర్తయింది. ఆయన స్థానంలో కొత్తవారిని నియమించాలని ఏఐసీసీ పలువురి పేర్లను పరిశీలిస్తోంది. ఐతే మంత్రివర్గం విస్తరణ, పీసీసీ నూతన కార్యవర్గం ఎంపిక ఒకదానికొకటి లింక్ ఉండటంతో ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఇదే సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడిని నియమించిన తర్వాతే బీజేపీ సారథిని ఎంపిక చేయాలనే ఆలోచనతో కమలనాథులు ఉన్నట్లు తెలుసుకున్న కాంగ్రెస్ హైకమాండ్ మరికొన్నాళ్లు వేచిచూస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఏడాదైనా రేవంత్‌రెడ్డిని కొనసాగిస్తే? అప్పటికి అసెంబ్లీ ఎన్నికలకు మూడేళ్లు సమయం ఉంటుందని? కొత్త సారథికి ఎన్నికల బాధ్యతలు అప్పగిస్తే యాక్టివ్‌గా పనిచేస్తారని భావిస్తోందట ఏఐసీసీ? దీంతోనే పీసీసీ చీఫ్ నియామకాన్ని వాయిదా వేయాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది.వాస్తవానికి కాంగ్రెస్‌తోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని నియమించాల్సివుంది. రెండు పార్టీల్లోనూ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న ఇద్దరు నేతలు ఒకరు సీఎంగా మరొకరు కేంద్ర మంత్రిగా అధికార విధుల్లో బిజీగా ఉంటున్నారు. దీంతో పార్టీ కార్యక్రమాలు వెనకబడుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి? వారి వారి పార్టీ బాధ్యతల నుంచి తప్పుకోవాలని చూస్తున్నారు. కానీ, రెండు పార్టీల అధిష్టాన వర్గాలు మాత్రం ఇద్దరికి విముక్తి కల్పించడం లేదు.పీసీసీ కొత్త సారథులుగా బీసీ వర్గం నుంచి మహేశ్‌కుమార్ గౌడ్, మధు యాష్కీ పేర్లు పరిశీలనలో ఉండగా, ఎస్టీ కోటాలో బలరాం నాయక్, ఎస్సీ కోటాలో సంపత్‌కుమార్ పేర్లు వినిపిస్తున్నాయి. ఇక రాష్ట్రంలో కీలక సామాజిక వర్గాలైన రెడ్డి, వెలమ కులాలకు చెందిన నేతలు కూడా పీసీసీ చీఫ్ పీఠాన్ని ఆశిస్తున్నా సామాజిక సమీకరణల రీత్యా వారికి చాన్స్ లేదంటున్నారు. ఇదే సమయంలో బీజేపీ కూడా కాంగ్రెస్ ఎంపిక తర్వాతే తాను నిర్ణయం తీసుకోవాలని భావిస్తోందంటున్నారు. ఐతే బీజేపీలో బీసీలకు తప్ప వేరొకరికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో కాంగ్రెస్ నిర్ణయం కోసం వేచి చూడకుండా కొత్త అధ్యక్షుడిపై ప్రకటన చేయాలని బీజేపీ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారుమొత్తానికి రెండు జాతీయ పార్టీలు కొత్త అధ్యక్షుడిని నియమించే విషయంలో ఒకరి నిర్ణయం కోసం ఒకరు వేచిచూడటమే తెలంగాణలో పొలిటికల్‌గా హాట్‌టాపిక్ అవుతోంది. ఒక పార్టీ రాష్ట్రంలో.. మరోపార్టీ కేంద్రంలో అధికారంలో ఉండగా, రాష్ట్ర అధ్యక్షులుగా ఎవరిని నియమించాలనే అంశం ఇరుపార్టీలకు సవాల్‌గా మారిందంటున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్‌లో పీసీసీ, మంత్రి పదవుల మధ్య లింక్‌తో ఎటూ తేల్చుకోలేకపోతుండగా, బీజేపీ మాత్రం సమర్థులైన నేతల కోసం అన్వేషిస్తుండటం వల్లే జాప్యం జరుగుతోందంటున్నారు. అందుకే కాంగ్రెస్ సారథి నియామకంపై లింక్ పెడితే కొన్నాళ్లు సమయం లభిస్తుందని బీజేపీ పెద్దలు భావిస్తున్నారంటున్నారు. ఇలా రెండు పార్టీలు తెలంగాణ సారథులపై తేల్చుకోలేకే వాయిదాలపై వాయిదాలు